ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT


గురు వారము, ఫిబ్రవరి 14, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 1 నంబరు 3

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 8

**THURSDAY, THE 14th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO.3**

**25 MAGH, 1929 SE**


* * * * *


శాసన పరిషత్తు, సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎస్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### గురు వారము, ఫిబ్రవరి 14, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   విషయం: తెలంగాణాపై రిజల్యూషన్ గురించి.

2. ప్రభుత్వ ప్రతిపాదన :
   విషయంం: ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

4. సభా కార్యక్రమము :

5. గవర్నరు గారి ప్రసంగము పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ :

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**
**గురు వారం తేది. 14 ఫిబ్రవరి, 2008**
**నాలుగవ సమావేశపు 3 వ రోజు**
సభ ఉదయం గం. 10.00 లకు సమావేశమైంది.
**( గౌరవ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు.)**

**సభా కార్యక్రమము**

**తెలంగాణాపై రిజల్యూషన్ గురించి**

మిష్టర్‌ఛైర్మన్ : నౌ క్వశ్చనవర్. ఎండోమెంట్సు మినిష్టరు గారు మాట్లాడుతారు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి. తెలంగాణా మీద రెజల్యూషన్ యునానిమస్‌గా పెడదామని మేం అడగ్గానే మీరు మాకు అవకాశం ఇవ్వకుండా బయటకు వెళ్లమని
చెప్పారు.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ ఛైర్మన్ : తర్వాత మాట్లాడుదురు గాని. క్వశ్చనవర్ కానీయండి. తర్వాత మీరు మాట్లాడుదురు గాని.

( టిఆర్ఎస్ గౌరవ సభ్యులు ఈ కింది ప్లకార్డులు చూపుతూ , సభకు అంతరాయం కల్పించసాగారు.
''ఆత్మను అమ్ముకోవద్దు , అసత్యాలు ఆడవద్దు, తెలంగాణాకు అడ్డుపడవద్దు'')

(అధికార పక్ష సభ్యుల నుండి "అంతా నాటకం" అనే వ్యాఖ్యలు)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేం అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామండీ తమరు ఈ బిజినెస్‌ను పోస్టుపోను చేసి మాకు తెలంగాణాకు సంబంధించి మాట్లాడేందుకు చర్చకు అవకాశం ఇవ్వాలి. వారు నాటకం నాటకం అంటున్నారు. ఆ నాటకానికి తెరదించాలండి.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : నాటకమే లేకపోతే ఏం తెరదించుతారండీ? నాటకం లేదు డ్రామా లేదు. ఇంక తెరదించడం ఎక్కడుంటుంది?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ నాటకానికి తెరదించాలి. అంటే చర్చ జరపాలండీ. మా సోదరిడికి కూడా అనుమానం వచ్చింది. మీరు అనుమతిస్తే ఏమి డ్రామా జరుగుతుంది, సూత్రధారులు ఎవరు? ఎవరు లబ్ధి పొందుతున్నారు అన్నీ తెలుస్తాయి.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, వారు మాట్లాడుతున్నదేమిటి? ఏం డ్రామా అండీ? ( టిడిపి సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ) ఏం డ్రామా? మీ చంద్ర శేఖర రావే పెద్ద డ్రామా ఆర్టిస్టు.డ్రామా కంపెనీ ఛైర్మనే ఆయన.

( అంతరాయం )

సారూ, మీరు డెడ్ లైన్సు పెట్టేది హెడ్ లైన్స్ కొరకు. కలెక్షన్సు ఎలక్షన్సు. ఇది మీ సబ్జెక్టు.

(అంతరాయం)

శ్రీ చుక్కా రామయ్య: అయ్యా ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఇది డ్రామా కాదు. . ప్రజలు చాలా తబ్బిబ్బుపడుతున్నారు. ప్రతి ఇంట్లో దీని గురించి డిస్కషన్ చేస్తున్నారు. దయచేసి దీనిపై ఆ విధంగా కామెంటు చేయవద్దని అందరినీ కూడా నేను రిక్వెస్టు చేస్తున్నాను. దీని పరిణామాలు చాలా చెడ్డగా వస్తాయని నేను తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : తెలంగాణా అంశం అనేది ఒక సెన్సిటివ్ ఇష్యూ. మీరు గాని మేము గానీ ఎవరం కూడా దాని గురించి అంత చులకనగా మాట్లాడ కూడదు. అది కరెక్టు కాదు. డ్రామా అనే పదాన్ని దయచేసి టిఆర్ఎస్ వాళ్లు విత్ డ్రా చేసుకోవాలి.

(అంతరాయం )

ప్లీజ్ వినండి. దిలీప్ గారూ when you were speaking, I kept silent and when I am trying to speak, you must listen to me. అది డ్రామా అయివుంటే మీరు కూడా దానిలో పాత్రధారులు. కాని అది డ్రామా కానేకాదు. వాస్తవమైన సీరియస్ ఇష్యూ. ఈ రోజు యుపిఎ ప్రభుత్వం very much seized of the matter. దాంట్లో ఉన్నది. ఈ రోజు జరిగేదుంటే జరుగుతుంది. లేకపోతే జరగదు. అంత ఈజీగా, సులభంగా పరిష్కారం అయ్యేంత సులభంగా లేదు అది. దాని పైన అందరూ సీరియస్‌గానే ఉన్నారు. Let us not dilute the seriousness of the issue. అది కరెక్టు కాదు. దయచేసి మీరన్నది ఏమంటే గవర్నరు అడ్రెస్ మీద అది పొందుపరచలేదని అన్నారు. దయచేసి దానిపై పార్టిసిపేట్ చేయండి. మీరేమేమి దులపదలచుకునానరో, మా తప్పులు పట్టదలచుకున్నారో అది చేయండి. I request you to please participate during the course of the discussion on the Motion of thanks to the Governor's address. మీరు ఏమేమి మాట్లాడాలనుకున్నారో, మీకు ఏమి కావాలనుకున్నారో అది గవర్నర్సు అడ్రెస్ మీద ధన్యవాదాలు తెలిపే సందర్భంలో మాట్లాడండి. మీరు ఉన్న ఆపర్ట్యూనిటీని పోగొట్టుకుని ఈ విధంగా సభా సమయాన్ని వృధా చేయడం మూలంగా మికు వచ్చేది ఏమీ లేదు. అంత చిత్త శుద్ధి ఉంటే, లేదని నేను అనడం లేదు. చిత్తశుద్ధి ఉంది కాబట్టి మీరు దాని మీద గవర్నరు ధన్యవాదాల చర్చలో మాట్లాడండి. దయచేసి డ్రామా అనడం అదనడం, ఇదనడం చేయకండి. సెంటిమెంట్సు అందరికీ ఉన్నాయి. ఎవరినీ కించపరచకండి. దాని గురించి సంబంధితులందరూ సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. కనుక దానిని ఎలా పరిష్కరించాలో మార్గం కనిపెట్టాలి గాని, ఆ విధంగా చులకనగా మాట్లాడకూడదని మనవి చేస్తున్నాను. మీకు అవకాశం ఎప్పుడు వస్తుందండి? As the Leader of the TRS ఏమేమనదలచుకుంటే అది అనండి. ఛైర్మన్‌గారు పర్మిషన్ ఇచ్చినంతవరకూ అనండి, మాట్లాడండి. మాకు అభ్యంతరం లేదు. అప్పుడు చెప్పండి.

(అంతరాయం )

MR.CHAIRMAN: I appeal to the Members to cooperate with the chair. దయచేసి సెన్సిటివ్ అనే మాట దానిని ఎవరూ తీసుకోకండి. అది అందరికీ అప్లై అవుతుంది. (అంతరాయం ) దిలీప్ కుమార్ గారూ ఒక నిమిషం . ఇప్పుడు మీరు గవర్నరు తీర్మానానికి సవరణ కూడా తీసుకు రావచ్చు. మాట్లాడవచ్చు. ఏ విధంగా అనుకుంటారో అలా చేయవచ్చు. అది పద్ధతి. అది పార్లమెంటరీ ప్రొసిజర్. రూల్సు బుక్‌లో అదే ఉంది. నిన్న మీరు దీని గురించి వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మానం నిరాకరించిన తర్వాత మళ్లీ అదే సెషన్‌లో the same cannot be allowed.

( అంతరాయం )

అవునండీ వాదనలు ప్రతివాదనలూ విన్న తర్వాత జడ్జిమెంట్ వస్తుందని నిన్న అందరూ ఆశించారు. మళ్లీ అదే చెప్పారు. ఇక్కడ కూడా అందరూ సీరియస్‌గా ఉన్నారు. మీరు అనవసరంగా పదే పదే ఇక్కడ తీసుకువచ్చి సభా సమయాన్ని వృధా చేయవద్దు. ఇష్యూను కాంప్లికేట్ చేయవద్దు. వాదనలు ప్రతివాదనలు అయిన తర్వాతనే, ఆర్గ్యుమెంట్ అయిన తర్వాతనే ఎప్పుడు అయినా జడ్జిమెంటు వస్తుంది. దానిని మీరు గమనించాలి. మంత్రి గారు అందరూ చెప్పారు. ప్రతి ఒక్కరూ దీనికి కన్‌సర్న్ అయివున్నారు.

(టిఆర్ఎస్ సభ్యులు ఛైర్మన్ వెల్‌లోకి వచ్చి తమ అభ్యంతరాలను తెలుపుతూ, నినాదాలు జేయసాగారు. )

I will give you an opportunity to participate in the discussion on the Motion of thanks to the Governor's address. More over, today, being Non-official day, you can come forward with any proposal before the House. But, contrary to the rules and provisions of the House, you cannot go on stall the proceedings. Further, the issue being raised by you cannot be settled here. You have various other forums to raise that issue and settle.

ఉ. 10.10

I request you to please resume your seat. I have already stated that if you come forward with a resolution, I will allow you to speak.

(Interruptions)

Please cooperate with the Chair.

(Interruptions)

Nothing will go on record.

(TRS members rushed to the podium raising slogans viz. we demand Telangana state)

You are disturbing the proceedings. Do you want me to adjourn the house.

(Interruptions)

(జై తెలంగాణ జై జై తెలంగాణ, we demand Telangana State అని నినాదాలు చేస్తూ వెల్‌లోకి వచ్చిన టి.ఆర్.ఎస్ సభ్యులు శ్రీ ఆర్.సత్యన్నారాయణ, శ్రీ కె.దిలీప్ కుమార్ మరియు శ్రీ హెచ్.ఏ.రెహమాన్ గారు నినాదాలు చేస్తూ భైటాయించారు )

శ్రీ కె.దిలీప్ కుమార్ : తెలంగాణా మీద రిజల్యూషన్ పాస్ చేయమని అడుగుతున్నాము.

MR.CHAIRMAN: Nothing will go on record. Please resume your seats. Mr. K.Dileep Kumar, you please ask your Members to resume their respective seats. When your Adjournment Motion is rejected, again the same will not be allowed during the course of the same session.

శ్రీ కె.దిలీప్ కుమార్ : తెలంగాణా మీద రిజల్యూషన్ పాస్ చేయవలసినదిగా సభా ప్రొసీడింగ్స్ మూవ్ చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: మీరెలా అడుగుతారండి, బైటకువెళ్లి అడగండి, ఇక్కడ కాదు.

(టి.ఆర్.యస్ నేతలు జై తెలంగాణ జై జై తెలంగాణ, we demand Telangana State అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. CHAIRMAN : Nothing will go on record. మిస్టర్ దిలీప్ కుమార్, సత్యన్నారాయణ ఈ విధంగా సాధించేది ఏమి ఉండదు. ఈ విధంగా చేయడం వలన సభా సమయం వృధా అయిపోతుంది. మీకు ఏదైనా ఉంటే you can have your dialogue with any leader out side, let the house takeup the business as per schedule.

శ్రీ ఆర్.సత్యన్నారాయణ : అధ్యక్షా, మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాం అధ్యక్షా, గౌరవ మంత్రిగారు శ్రీనివాస్ గారు ఇక్కడ ఉన్నారు.

(Interruptions)

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేము అదే అడుగుతున్నాం. అసలు ప్రభుత్వంలో ఏమి జరుగుతుందో, కాంగ్రెస్ పార్టీ వైఖరేమిటో, తెలంగాణా ప్రజలు తెలుసుకోవలసి ఉంది.

MR.CHAIRMAN: Please go back to your seats.

శ్రీ ఆర్.సత్యన్నారాయణ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు డి.శ్రీనివాస్ గారు, పి.సి.సి అధ్యక్షులు కండువలు వేసుకొని ఏమిచెప్పారో వారిని చెప్పమనండి, తెలంగాణా గురించి ఏమి మాట్లాడినది, అధ్యక్షా......... (మైక్ కట్ అయినది.)

మిస్టర్ ఛైర్మన్ : Nothing will go on record.

(టి.ఆర్.యస్ నేతలు జై తెలంగాణ జై జై తెలంగాణ, we demand Telangana State అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.CHAIRMAN: Your motion is already rejected.

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, మాకు చర్చ కావాలి, అడ్జెర్న్‌మెంటే మేము కోరుకోవడం లేదు. మీరు దయతో......... (మైక్ కట్టైనది).

SRI D. SRINIVAS: You can ventilate your opinion by participating during the course of the discussion on the Motion of Thanks on the Governor's address.చర్చ వాళ్లకు కావాలి. చర్చ గురించి ఎవరికీ అభ్యంతరం ఉందండి. ఇప్పుడు మనము తీసుకునేది motion of thanks to the Governor మీద చర్చ కాదా అండి. దాంట్లో ఏ అంశమైనా మీరు డిస్కస్ చేయవచ్చు కదా? దాంట్లో ఫలానా తెలంగాణా సమస్య గురించి మెన్షన్ లేదనే మాట గురించే, కేవలం మీ పార్టీ వాళ్లు, ఇంకెవరైనా తెలుసుకుంటే, ఎవరైనా గాని, కేవలం దాని ప్రస్తావనే, దాని గురించే మాట్లాడండి ఎవరు వద్దన్నారు? ఇచ్చిన సమయాన్ని ఊడగొట్టుకొని, రోజులుగడుపుతా పోతావుంటే, ఇది బాగలేదండి.

(అంతరాయం)

శ్రీ కె.దిలీప్ కుమార్: అధ్యక్షా, తెలంగాణా అంశాన్ని ఎందుకు చేర్చలేదు?

శ్రీ డి.శ్రీనివాస్: అదేమాట మీరు చర్చించండి, మాట్లాడండి. మీకు మాట్లాడే అధికారం ఉన్నది, స్వేచ్చ ఉన్నది, అవకాశం ఉన్నది, దానిని మీరు వదిలేసుకొని.

MR.CHAIRMAN: Nothing will go on record.

(టి.ఆర్.యస్ నేతలు జై తెలంగాణ జై జై తెలంగాణ, we demand Telangana State అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(Interruptions)

శ్రీ కె.దిలీప్ కుమార్: అధ్యక్షా, శ్రీనివాస్‌గారు ఏమన్నారు సార్, ఈ అంశం అధిష్టానం దగ్గర నిర్ణయానికి ఉన్నదని అన్నారు. మోసం చేస్తు......(మైక్ కట్ అయినది)

MR.CHAIRMAN: Nothing will go on record. Please resume your seats. Mr. K.Dileep Kumar, you please ask your Members to resume their respective seats. When your Adjournment Motion is rejected, again the same will not be allowed during the course of the same session.

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఆ అంశాన్ని మేము విత్ డ్రా చేసుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణా అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లైయితే, ఎలెక్షన్ ప్రామిస్‌లు నెరవేర్చాలి, అదనముగా ఈ రిజల్యూషన్ పాస్ చేయాలి. రోశయ్యగారు ఏమన్నారు? అదే విషయాన్ని........(మైక్ కట్ అయినది).

(జై తెలంగాణ జై జై తెలంగాణ, we demand Telangana State అని నినాదాలు చేస్తూ వెల్‌లోకి వచ్చిన టి.ఆర్.ఎస్ సభ్యులు శ్రీ ఆర్.సత్యన్నారాయణ, శ్రీ కె.దిలీప్ కుమార్ మరియు శ్రీ హెచ్.ఏ.రెహమాన్ గారు నినాదాలు చేస్తూ బైఠాయించారు.)

MR.CHAIRMAN: Nothing will go on record. There are various other forums wherein you can voice your views otherwise, I will allow you to speak on the Motion of thanks to the Governor's address.

(Interruptions)

Please cooperate with the Chair in conducting the business of this House.

(Interruptions)

Please resume your seats.

(Interruptions)

Now the House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.20 a.m. for ten minutes.)

ఉ. 10.30

(THE HOUSE REASSEMBLED AT 10.36 A.M. WITH THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

సభా కార్యక్రమము

తెలంగాణా పై రిజల్యూషన్ గురించి (కొనసాగింపు)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్:- అధ్యక్షా మేము రెజల్యూషన్ కోసం పట్టుపడుతున్నాము. సభాకార్యక్రమాల్ని దయచేసి మీరు వాయిదా వేయండి, తెలంగాణకు అనుకూలంగా ఈ సభలో ప్రవేశపెట్టండి.

శ్రీ ఆర్. సత్యనారాయణ: మైకు ఇవ్వండి అధ్యక్షా , తెలంగాణా గురించి మాట్లాడేటప్పుడు మైకు ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ రెండు రోజులు మొదటి అర్థ గంట సమయం మీరే తీసుకున్నారు. You are preferring outside the mike.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఉదయం నుంచి observe చేస్తున్నాను మిత్రులు అంగీకరించకపోవడం బాధాకరం. నేను మరొక్కసారి ప్రభుత్వం తరఫున మనవి చేస్తున్నాను. గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడేటప్పుడు మీకున్నటువంటి ఎఫెక్టివ్‌నెస్ అంతా ఉపయోగించి మీ సమస్యను ప్రజెంట్ చేయొచ్చు, ఎవరూ అడ్డుకోరు. తర్వాత బహుశా నాకు తెలియదు, మిగిలినటువంటి గౌరవ సభ్యులు కూడా అంగీకరిస్తే గవర్నర్ అడ్రస్ మీద ప్రపోజల్, సెకండ్ చేసిన తర్వాత మీరే ఛాన్స్ తీసుకుని మాట్లాడినా కూడా మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్:- ఆ విషయం నేను కూడా చెప్పాను

శ్రీ కె. రోశయ్య :- మనం ఈ సభను హుందాగా నడుపుకుందాం. మీ సమస్యను సమస్యగా గుర్తించకపోవడం అనేది లేదు. మీ సమస్యను గురించి మాట్లాడడానికి మీకు సమయం వచ్చింది, ఆ సమయాన్ని మీరు సద్వినియోగం చేసుకోండి, అంతేకాని సభాకార్యక్రమాల్ని మన సమస్యలపైన చర్చకు ఉపయోగించుకోకుండా ఇలాగే సభ జరుగకుండా చేస్తే కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం ఏమత్రం సబబు కాదు. దయచేసి మీరు బాగా చదువుకున్నవారు విషయ పరిజ్ఞానం కలిగినవారు కాబట్టి ఆలోచించండి, సమయాన్ని మనం ఎంతో జాగ్రత్తగా వాడుకోవాలి . ఈ ఉన్నటువంటి సమయము చాలదని అనేక సార్లు అంటుంటారు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ :- మరి బాగా చదువుకున్నాం కాబట్టే ఈ విషయం బాగా అర్థం అయ్యింది. ఈ విషయం మీరు తేల్చదలుచుకోలేదు. తెలంగాణను ముంచదల్చుకున్నారు కాబట్టే మా ఆవేదన. ఆందులో తెలంగాణ మీద ఏమాత్రం చిత్తశుద్ధి లేదు.

శ్రీ కె.రోశయ్య:- నిభందనల ప్రకారంగా సభ నడవాల్సిందే తప్ప వ్యక్తిగా నా ఇష్టం కాని మరే ఇతరుల ఇష్టా ఇష్టాలతో సభ నడవదు. మనం అందరం కలిసి చేసుకున్నటువంటి. నిభందనల ప్రకారంగా గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానం మీద చర్చ జరగాలి. ఆ చర్చలో మీరు పార్టిసిపేట్ చేయండి అంతేకాని నేను సమస్య మీద ఇప్పుడు మాట్లాడాలనుకుంటున్నాను. వెంటనే సమయం నాకు యిచ్చేసెయ్యండి, ఇది చాలా important అని ఎవరమైనా కూడా చైర్‌ని కాని, హౌజ్‌ని కాని డిక్టేట్ చేసే అవకాశం ఉండదు. ప్రజాస్వామ్యంలో అది ఎవరికీ అంగీకారం కాదు. అందువల్ల ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రధానమైన సమస్య ఉంటుంది, రేపు ఇంకొకరు లేచి ఈ సమస్యలు చెప్పడానికి , ఈ ఎజెండా పక్కకు పెట్టండి, నేను ఫలానాదాని గురించి మాట్లాడదలుచుకున్నాను, అంటే అది సరి కాదు. దయచేసి మీరు కో.ఆపరేట్ చేయండి . కాదు కోఆపరేట్ చేయడానికి వీలు లేదు మమల్నే మీరు obey చేయమని మీరు అంటే బాధతో మిమ్మల్ని వదిలేసెయ్యాలి అంతకంటే ఏమీ చేయలేదు .

ఉ. 10.40

## ప్రభుత్వ ప్రతిపాదన
## ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి
(అంతరాయం)

నేను చేసుకున్నటువంటి విజ్ఞప్తికి గాని, తాము చెప్పిన సలహాకుగాని, సభలో వున్నటువంటి మిత్రులందరూ కూడా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకున్నామనేటటువంటి మాట చెప్పినా కూడా వినటం లేదు కాబట్టి, భారమైనటువంటి హృదయంతో మిత్రులను బైటికి పంపించడానికి మీ అనుమతిని కోరుతున్నాను.

Mr. Chairman, Sir, I beg to move:

"That under Sub-Rule 2 of Adhoc Rule 308 of the Andhra Pradesh Legislative Council Rules the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for four days i.e. from 14-02-2008 to 18-02-2008 ":

Sri K. Dileep Kumar, Sri R. Satyanarayana and Sri H.A. Rahaman

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That under Sub – Rule 2 of Adhoc Rule 308 of the Andhra Pradesh Legislative Council Rules the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for four days i.e. from 14-02-2008 to 18-02-2008:

Sri K. Dileep Kumar, Sri R. Satyanarayana and Sri H.A. Rahaman

(Pause)

Motion was adopted and I request that the suspended Members may leave the House.

(Interruptions)

(At this juncture, as the suspended Members refused to leave the House, as per the directions of the Hon'ble Chairman, the Secretary, Legislature Secretariat summoned the Marshals and cleared them)

(అంతరాయం)

<u>నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు</u>

**అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భద్రతా ఏర్పాట్లు**

ప్రశ్న నెం . (687) 21

శ్రీ గిడుగు రుద్రరాజు

గౌరవనీయులైన దేవదాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ ) రాష్ట్రంలోని కొన్ని దేవాలయాలకు, పూజనీయ ప్రదేశాలకు ప్రత్యేక భద్రత కల్పిస్తూ తీవ్రవాద కార్య కలాపాల నుండి వాటిని పరిరక్షించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా ;

(ఆ ) అయితే, తూర్పు గోదావరి జిల్లాలోని ఆంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి భద్రత కల్పించడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

దేవాదాయ, ధర్మదాయ శాఖామంత్రి (శ్రీ జె.రత్నాకరరావు)

(అ ) అవునండి.

(ఆ ) 2008, ఫిబ్రవరి 1 వ తేదీ నుండి రేయింబవళ్లు భద్రత కల్పించమయింది.

దేవాలయాల రక్షణ నిమిత్తం ప్రభుత్వం వారిచే రక్షణ విషయంలో నిపుణులైన ఒక పదవీ విరమణ చేసిన ఆర్మీ అధికారిని, దేవాదాయ శాఖలో ముఖ్య రక్షణాధికారిగా, Chief Security Officer నియామకం చేయడం జరిగింది. ఈ నియామకం చేసిన తర్వాత, అన్ని దేవాలయాలకు పంపి, ఈ Chief Security Officer గారిని ఎక్కడెక్కడ అవసరముందో, అక్కడ పరిరక్షణ చేయడం జరిగింది. అయితే ఈ పరిరక్షణ దళానికి అదనంగా ప్రవేటు రక్షణ దళాలు కూడా 21 దేవాలయములలో 24 గంటలు కాపలాకాయు నిమిత్తం నియమించడం జరిగినది. రాష్ట్రములో

దేవాలయముల రక్షణ నిమిత్తం ముఖ్యమైన దేవాలయాలలైన 10 దేవాలయాల్లో S.P.F. దళాలను ఆయుధాలతో రక్షణ నిమిత్తం నియమించడం జరిగినది. రెండవది సార్, అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం యొక్క రక్షణ విషయంలో నలుగురు ప్రవేటు సెక్యూరిటి గార్డులు ఉదయం ఇద్దరూ, రాత్రి ఇద్దరూ కాపలా నిమిత్తం నియమించడం జరిగినది.

మిస్టర్ ఛైర్మన్: గిడుగు రుద్ర రాజు,

శ్రీ గిడుగు రుద్ర రాజు: అధ్యక్షా, ఈ రోజు కూడా చాలా పత్రికలలో మనకి ఆలయాల భద్రత గురించి ఉగ్రవాదుల యొక్క అంటే మత చాంధస వాదుల నుంచి ముప్పు ఉందనేటటువంటిది పత్రికలలో రావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అనేకమైనటువంటి పుణ్య క్షేత్రాలు, ఈ రాష్ట్రంలో వున్నాయి . మూడు రీజన్‌లలో ఇటు ఆంధ్రలో గాని, తెలంగాణాలో గాని, రాయలసీమ ప్రాంతాల్లో కానీ చారిత్రక ప్రాముఖ్యత కల్గినటువంటి అనేక దేవాలయాలున్నాయి. ముఖ్యంగా మా జిల్లాలో తూర్పు గోదావరి జిల్లాలో అన్నవరం దేవస్థానంగాని, ద్రాక్షారామంగాని, అయినవిల్లి గాని, ర్యాలీ గాని, నేను స్పెసిఫిక్‌గా మెన్‌షన్ చేసినటువంటి అంతర్వేదికాని, ఈ దేవస్థానాల్లో సెక్యూరిటి పూర్తిగా లేనటువంటి పరిస్థితి వాస్తవం . ముఖ్యంగా అంతర్వేదికి సంబంధించి 16వ తారీఖు నాడు అక్కడ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగ బోతుంది. మంత్రి గారికి కూడా తెలుసది. మరి లక్షలాది మంది భక్తులు అక్కడికి వచ్చే పరిస్థితి వుంది. సముద్ర స్థానానికి వచ్చినటువంటి బ్యాగులతోటే దేవాలయంలోకి వచ్చేటటువంటి పరిస్థితి వుంది కాబట్టి మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది, immediateగా అక్కడ metal detectorను, ఏర్పాటు చేయడం గాని, స్క్రీనింగ్ ఏర్పాటు చేయడం గాని, అదే విధంగా ప్రైవేటు సెక్యూరిటీని గాకుండా, లోకల్ పోలీసులకు ఏమన్నా కొంత సూచనలు ఇచ్చి సెక్యూరిటీ ఏర్పాటు చెయ్యాలి. ఎందుకంటే ఇటీవల మనం విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో జరిగినటువంటి ఏర్పాట్లలో కొంత వైఫల్యం చెందామనేటటువంటి మాట వాస్తవం . దానిని దృష్టిలో పెట్టుకుని, అటువంటి పరిస్థితులు పునరావృతం గాకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పని సరిగా పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా స్పెసిఫిక్‌గా పల్లవులు నిర్మించినటువంటి ఆలయం ఏదైతే వుందో, దానికి సుమారు 2,500 ఎకరాల వరకు భూమి వుందనే విషయాన్ని గతంలో పూర్వికులు చెప్పుకునేవారు. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేది ఇపుడు ఆ ఆలయానికి వున్నటువంటి మొత్తం ప్రాపర్టీ ఎంత, ఎన్ని వందల ఎకరాలు ఆలయం క్రింద వుంది, వున్నటువంటి కోట్లాది విలువైనటువంటి బంగారు ఆభరణాలు ఆనాడు పల్లవులు కాని, తరువాత ఇతర రాజ వంశస్థులు కాని, ఇవ్వడం జరిగింది. డైమండ్స్ గాని, ఇతర పచ్చలు కాని వున్నాయి. వాటి అన్నింటి భద్రత నిమిత్తం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే 16వ తారీఖు కళ్యాణం జరిగే రోజునే స్వామి వారికి పెట్టాలనేటటువంటి ఆలోచన ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో కూడ పెట్టడం జరిగింది. దానికి ఏమైనా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నా రా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు: అధ్యక్షా, festivals జరిగే సమయంలో, ఏ దేవాలయములోనయినా ముఖ్యమైనటువంటి వజ్రాలు గాని, గోల్డుతో తయారు చేసినటువంటి కిరీటంగాని, ఇతర నగలను కానీ తీసుకుపోయేటపుడు మంచి రక్షణతోటి తీసుకుపోవడం జరుగుతుంది. అక్కడ ప్రభుత్వ పక్షాన

దగ్గరున్న పోలీసు స్టేషన్ వాళ్లు పోయి కాపలా వుంటారు. ఎక్కడ festivals జరుగుతున్నా కూడా అదనంగా సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ద్వారా ఎక్కువ మందిని పంపించి వాటి రక్షణ బాధ్యతలు తీసుకోవడం జరుగుతుంది. ఈ మధ్యన కొన్ని పెద్ద, పెద్ద టెంపుల్స్ ఏమైతే వున్నాయో, అన్నవరం కానివ్వండి, లేకపోతే శ్రీశైలం కానివ్వండి, తిరుపతి, ఇంకా అన్నిటల్లో కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో స్కానర్స్ కూడా పెట్టడం జరిగింది. తద్వారా దేవాలయం చుట్టు వున్నటువంటి ప్రాంతాల్లో అక్కడ ఏమి జరుగుతున్నదనే విషయం కూడా అక్కడ నుండి ఆపరేషన్ చేసేటటువంటి అవకాశం వుంది. ముఖ ద్వారం దగ్గర ఇద్దరూ రైఫిల్స్‌తోనే వుంటారు. ఇంకా ముందు ఇద్దరూ, ఆలయం చుట్టు కూడా కాపలా పెట్టేటటువంటి కార్యక్రమము తీసుకున్నాం . దాదాపు 115 మందికి ట్రైనింగ్ ఇవ్వడం కూడా జరుగుతోంది. ట్రైనింగ్ తరువాత ఎట్లా చేయాలి, ఏమి చేయాలనే విషయం కూడా ఆలోచనలో ఉంది. అలాగే ఎవరన్నా లోపలికి వెళ్లే దారిలో కూడా మెటల్ డిటెక్టరును పెట్టాము. వస్తువులను మెటల్ డిటెక్టరు ద్వారా చూసే కార్యక్రమం కూడా జరుగుతోంది. రెండవది. సెక్యూరిటీ గురించి అడిగినారు కాబట్టి నేను ఆ విషయాన్ని వివరంగా చెప్పినాను. ఇంకా అవసరమున్నటువంటి కార్యక్రమాలు ఏమన్నావుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ముఖ్యమైన దేవాలయాలకు సెక్యూరిటీ ఉంటుంది.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా , దేవాలయాల మీద వచ్చింది కాదు ఇది. దేశం యొక్క రాజకీయ పరిస్థితుల వల్ల వచ్చినటువంటి సమస్య, కాబట్టి భద్రతకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించవల్సిందని, దేవాలయాల మీద వేయడం మాత్రం భావ్యం కాదనే నేను ప్రార్థిస్తున్నాను. దీని మీద మీరు ఏమన్నా ప్రభుత్వానికి సూచన చేశారా అని, మంత్రి గారిని అడగదలచాను.

శ్రీ జె.రత్నాకరరావు:ఈ సమస్య పూర్వం లేకుండేది సార్. మీకు కూడా తెలుసు, వారికి కూడా, కానీ, ఈ మధ్యనే ఐ.యస్.ఐ. వాళ్లు రావడం, అక్కడక్కడ కొన్ని బాంబు బ్లాస్టింగ్స్ చేయడం వంటి కార్యక్రమాలు వచ్చిన తరువాతనే మేము కొన్ని కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అట్లానే Chief Security Officerను నియమించడంలో కూడా అదే ఉద్దేశం ఉంది. వారి ద్వారా ఎక్కడెక్కడ ఏ అవసరాలు వున్నాయో, అవి తీర్చే ప్రయత్నం చేస్తున్నాం.

ఉ. 10.50

కాని ఇంతవరకూ సెక్యూరిటీ గార్డులకు సంబంధించినంత వరకూ దేవాదాయ శాఖ వారే జీత భత్యాలు భరించే వ్యవస్థ ఉంది. రామయ్య గారు సూచించిన కార్యక్రమం తప్పకుండా ప్రభుత్వంతో ఆలోచిస్తాను. ఏదో విధంగా పరిష్కార మార్గం ఆలోచిస్తాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం సముద్రతీర ప్రాంతంలో ఉంది. గోదావరి, బంగాళాఖాతం కలిసే చోటున సంగమంలో ఉన్న పుణ్య క్షేత్రం. ఆ ప్రాంతం అంతా అంతగా జన సాంద్రత లేని ప్రాంతం . ఎండోమెంట్సు వారు నలుగురు ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేశారని మంత్రి గారు చెప్పారు. ఆ సంఖ్యను ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. దానిని కనీసం 8 మందికి పెంచవలసిన అవసరం ఉందని మంత్రి గారిని కోరుతున్నాను. ఇది సముద్ర తీర ప్రాంతం, జన సాంద్రత తక్కువ. చాలా ప్రశస్తమైన దేవాలయం ఇది.

శ్రీ ఎం . మాణిక్ రావు : అధ్యక్షా,అన్ని దేవాలయాలలో వృద్ధులు దర్శనానికి వస్తూ వుంటారు. 75 - 80 సంవత్సరాల వయసు వారు వస్తూ వుంటారు. ఐఎఎస్ వంటి ఆఫీసర్సుకు స్పెషల్ ఎరేంజ్ మెంట్సు చేస్తూ వుంటారు. I specially request Hon'ble Minister to kindly direct the officials concerned to arrange to provide wheel chairs and other alternative arrangements for the use of the senior citizens in the premises of various important temples across the state

శ్రీ జె. రత్నాకర రావు: మాణిక్ రావు గారు చెప్పింది వాస్తవమే. నా వయసు 79. మరి వారి వయసు నాకు తెలియదు. నాకు కూడా ఈ అనుభవం ఉంది. అన్ని దేవాలయాలలో ఈ రకంగా వీల్ ఛైయిర్స్ ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటాము. రెండవది, ఎవరైనా వృద్ధులు, చంటి పిల్లల తల్లులు వస్తే మనిషి నిచ్చి పంపించే ఏర్పాటు చేస్తున్నాము. అది సరిగ్గానే జరుగుతోంది. అలాగే, సభ్యులు మాట్లాడుతూ, సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఈ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి భక్తులు ఎక్కువ మంది వస్తున్నారని, సెక్యూరిటీని పెంచమని అడుగుతున్నారు. మాకేం ఇబ్బంది లేదు కానీ , ఆ ఖర్చును దేవాలయాలే భరించాల్సి వుంటుంది. ఆదాయాన్ని బట్టి ఆ పరిస్థితి ఉంటుంది. ఎప్పుడైతే కార్యక్రమాలు జరుగుతాయో ఆ రోజుల్లో ఎక్కువ మందిని ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటాము.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : లక్షలాది మంది భక్తులు వస్తూవుంటారు కాబట్టి, ఉత్సవాల సమయంలో నైనా ఎక్కువ మందిని పెట్టాలి.

జె. రత్నాకర రావు : ఉత్సవాలు జరిగే సమయంలో అక్కడ ఉన్న పోలీసు స్టేషను నుంచి గాని, ఎస్పి గారికి చెప్పి గాని అదనంగా సెక్యూరిటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

IRREGULARITIES IN DEO OFFICE. PRAKASAM DISTRICT
Question No. 22 (986).

S/ Sri Katcha George Victor,Dachuri Rami Reddy, Balasubramanyam Vitapu, K.S. Lakshmana Rao and MVS Sarma.

Will the Minister for School Education be pleased to state:

a) Whether it is a fact that the then DEO of Prakasam District committed many irregularities in the transfer of teachers in counseling during the year 2005 by appointing them in non-existing posts and vacancies;

b) If so, the number of teachers (cadre-wise) has been affected in this conseling.

c) Whether the gap period of teachers is regularized as on study.

d) Whether any enquiry has been conducted in the matter; and

e) If so, the action taken against erring official?

MINISTER FOR SCHOOL EDUCATION
(Sri Damodar Raja Narsimha)

a) Yes Sir,

b) The number of teachers affected during the counseling 2005 are as follows
(Cadre wise) :

| | | |
|---|---|---|
| 1. School Assistants (PC) | : | 02 |
| 2. School Assistants (SS) | : | 02 |
| 3. School Assistants (NC) | : | 03 |
| 4. LFL | : | 03 |
| 5. Telugu Pandit Gr. II | : | 08 |
| 6. Hindi Pandit Gr. II | : | 07 |
| 7. SGTs. | : | 121 |
| | | ------ |
| | | 146 |
| | | ----- |

c) Proposal is under examination.

d) Yes Sir,

e) All the accused officers were suspended immediately and subsequently they were reinstated in to service, pending disciplinary proceedings as per APCS (CC&A) Rules, 1991 by the respective authorities.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిచ్చిన లెక్కలు ఎక్కడ నుంచి వారు సంపాదించి ఇచ్చారో నాకు తెలియదు. గవర్నమెంటు, డిఇవో ఆఫీసు మధ్య నడిచిన కరస్పాండెన్సులో ఉన్న అంకెలకు, ఇప్పుడు మంత్రి గారు ఇచ్చిన అంకెలకు ఎక్కడా పొంతన లేదు. డిఇవో గారు డైరెక్టరు గారికి గాలిలో ఉన్న 204 మంది టీచర్సు సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని ప్రపోజల్ పంపించారు. అది పోయిన సెప్టెంబరు నుంచి పెండింగులో ఉంది. ఇంకా వంద మంది పంపించవలసిన వాళ్లున్నారు. ఇలా ఎఫెక్టు అయిన వారు డిపార్టుమెంటులో 300 మంది ఉన్నట్లు కరస్పాన్డెన్సులో ఉంటే, ఆ సంఖ్యను మంత్రి గారు 146కు తగ్గించారు. ఎస్ఎస్ఎ పోస్టుల్లో బదిలీల ద్వారా వెయ్యకూడదని గవర్నమెంటు ఉత్తర్వులు ఉన్నాయి. దానికి భిన్నంగా డిఇవో గారు మార్చిన కారణంగా 185 మంది ఎడ్జస్టు కావడానికి వీలు లేదు, ఏమి చెయ్యమంటారుఅని డైరెక్టరు గారికి డిఇవో ప్రపోజల్ పంపించారు. దానిలో కొందరిని ఎడ్జస్టు చేశారు. ఇప్పటికీ ఎడ్జస్టు చేయడానికి లేకుండా 8 మంది ఉన్నారు. అంటే రాబోయే డిఎస్సి పోస్టులలో సర్దుబాటు చేసినా కూడా ఈ సమస్య పరిష్కారం కాని పెద్ద సంఖ్య ఉంటే, మంత్రి గారు దానిని ఎట్లా కుదించారో తెలియడం లేదు. 2006 జనవరిలో గవర్నమెంటు ఉత్తర్వు ఇచ్చింది. డిఇవో గారు ఎన్ని అక్రమాలు చేశారో వాటిని క్యాన్సిల్ చేయమని తేది 7-1-2006 న మెమోలో ఇచ్చారు. దానిలో ఎంత దుర్మార్గమైన విషయం గవర్నమెంటు పసిగట్టిందంటే, సస్పెండు అయ్యాక 300 మందికి ఈ డిఇవో గారు యాంటీ డేట్ వేసి, పోస్టింగ్సు ఇచ్చారు. బహుశా ఇంత పెద్ద కుంభకోణం అని అనడానికి లేదు గానీ, ఆ డిఇవో గారు ఏ జిల్లాలో తప్పు చేశారో దాని మీద ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. ఆయన ప్రకాశంలో చేశారు, నెల్లూరులో చేశారు, గుంటూరులో చేశారు, ఆయన లైఫంతా తప్పులు చేయడం, సస్పెండు కావడం, ప్రమోషను లిస్టులో కూడా ఆయన ఉన్నా

డేమో మాకు తెలియదు. ఇంత జరిగినా ఏం చర్య తీసుకుంటున్నారు? ఈ లెక్కల తప్పులు మీరెట్లా సరిచేస్తారు? మాకు అర్జంటుగా కావలసింది, ఈ గ్యాప్ పీరియడ్. వాళ్లేం తప్పు చేయకుండా పనిష్ చేస్తున్నారు. వారికి ఇంక్రిమెంట్సు లేవు. వీటిని ఎప్పుడు సరి చేస్తారు? వాళ్లు కోర్టుకు పోయారు అక్రమంగా. చాలా ఆర్డర్సు రద్దు చేయలేదు. ఎప్పుడు రద్దు చేస్తారో చెప్పాలి.

శ్రీ విటపు బాల సుబ్రమణ్యం : అధ్యక్షా, ఒక జిల్లా విద్యాశాఖాధికారి తలుచుకుంటే మొత్తం జిల్లా విద్యా వ్యవస్థను ఎంత అతలాకుతలం చేయగలడో ఈ జయచంద్ర కుమార్ గారే ఉదాహరణ. ఈయన ఎంత దుర్మార్గం చేశాడంటే ఒక పోస్టుకి నలుగురిని ఎపాయింట్ చేశారు. వాళ్లు నలుగురూ అక్కడకు పోయి గొడవ పడ్డారు. వారిలో బలవంతుడు ఎవరైతే వాడు దూరేడు. ఎవరు బలహీనులో ఆ ముగ్గురూ బయటకొచ్చారు. వాళ్లకు పోస్టింగ్స్ ఇవ్వడానికి నెలలు పట్టింది. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో రకరకాల టీచర్సుతో బాటు గాలి టీచర్సు అనే ఒక బ్యాచ్ తయారైంది. గాలి టీచర్సు అని గౌర వంగా పిలుస్తున్నారు. ఈ విధంగా నెల్లూరు జిల్లాలో కూడా చేస్తే, సస్పెండు చేసి, ఒక సంవత్సరం తర్వాత పోస్టింగ్ ఇచ్చారు. ఆ సంవత్సరం అంతా ఇంట్లో కూర్చోబెట్టి హాయిగా జీతం ఇచ్చారు. హాయిగా వుంది. ఇప్పుడు మళ్లీ ప్రకాశం జిల్లాలో ఇదే విధంగా చేస్తే, మేము పట్టిస్తే, ఆయన సస్పెండ్ అయి, ఒంగోలులో లాడ్జిలో కాపరం పెట్టి, యుడిఎఫ్ టీచర్సు మీద దాడులు చేయించాడు. మొత్తం టీచర్లను కోర్టుకు పంపించి, సలహాలు ఇప్పించి, స్టేలు తెప్పించి, ఆ స్టేలు అమలు చేయడానికి మళ్లీ డిఇవో ఆఫీసులో పైరవీలు చేశాడు. ఇంత దుర్మార్గమైన పనులు చేశాక, ప్రస్తుతం వందలాది మంది టీచర్లకు నెలల తరబడి జీతాలు లేని పరిస్థితి. చివరకు, డైరెక్టరు గారు, మంత్రి గారు జోక్యం చేసుకు ని ఒక మేరకు ఎంతో చొరవతో ఆ సమస్య పరిష్కారం చేశారు. కాని ఇప్పటికీ 204 మంది టీచర్సు కోర్టుకు పోయి, ఆ గ్యాప్ పీరియడ్ ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఇంకో వందమంది టీచర్లు కోర్టుకు పోక, పోబోయే పరిస్థితిలో ఉన్నారు కాబట్టి, ఆ మహానుభావుడికి ప్రమోషనేదైనా ఇచ్చి సత్కరిస్తారా లేక క్రిందికి తెచ్చి మాకు సమస్యలు రాకుండా చేస్తారా ఖచ్చితంగా చెప్పాలని మేము అడుగుతున్నాం.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, అసలు ట్రాన్స్‌ఫర్స్ నిజానికి కౌన్సిలింగ్ విధానంలో జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ విధానం జరిపితే బాగుంటుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అనే ఉద్దేశ్యంతో కౌన్సిల్ విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. కౌన్సిలింగ్ విధానం చేయనపుడు ముగ్గురు జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు ఉద్యోగాలు కూడా పోగొట్టుకున్నారు. వాళ్ల పేర్లు అనవసరం. కాని ఈ డిఇవో ఇట్లా జరగడానికి కారణం, ఖాళీ ప్రొసీడింగ్సు మీద సంతకాలు పెట్టి, బట్వాడా చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని డైరెక్టరు, సెక్రటరి, మంత్రి గారి దృష్టికి మేము తేవడం జరిగింది. ఉపాధ్యా యులు బలి అవుతారని చెప్పాం. ఒకటే ప్లేసుకు ముగ్గురు నలుగురికి ఇస్తున్నారు.

ఉ. 11.00

ఎవరు ముందు వెళితే వారు జాయిన్ అయ్యేవారు. మిగతావారు వెనక్కి వచ్చే వారు. మిత్రులు చెప్పినట్లు, వారి జి.పి.ఎఫ్.లు, ఇన్స్యూరెన్స్‌లు ఇంతవరకు జమ కాలేదు. ప్రకాశం జిల్లా ఉపాధ్యాయుల గురించే నేను చెపుతున్నాను. వారు డి.ఎస్.సి. ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. డైరెక్టర్ దృష్టికి తీసుకు వస్తే అప్పటికప్పుడే డి.ఇ.ఓ. గారితో మాట్లడడం జరిగింది. కొంత మంది రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మిగిలిన వారిని రెగ్యులరైజ్ చేయకపోగా రావాల్సిన బెనిఫిట్స్,

అటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వంటివి కూడా ఆగిపోయాయి. రిటైరైన వారికి పెన్షన్స్ రావడం లేదు. ఎప్పటిలోపు సమస్య పరిష్కరిస్తారో చెప్పాలి. ఈ ఉపాధ్యాయుల సర్వీస్‌ని రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

శ్రీ పి. సుబ్బారెడ్డి : పెండింగ్ యింక్వైరీ ద్వారా సస్పెండైన డి.ఇ.ఓ. సస్పెన్షన్‌ని రివక్ చేశామన్నారు.

శ్రీ దామోదర్ రాజనరసింహ : రామ్‌రెడ్డి గారు, ట్రాన్స్‌ఫర్స్‌కి కౌన్సిలింగ్, ప్రమోషన్స్ కౌన్సిలింగ్, రెక్రూట్‌మెంట్ కౌన్సిలింగ్ అని ఇక్కడ మూడు రకాలైన కౌన్సిలింగ్ పద్ధతులు ఉన్నాయి. Total figure is 394. వారన్నది వాస్తవం. ఘోరమైన అన్యాయం జరిగింది. టీచర్స్‌కి న్యాయం చెయాలి. గ్యాప్ పిరియడ్ విషయం బాల సుబ్రహ్మణ్యం గారు చెప్పారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని మోహన్‌రెడ్డి గారు చెప్పారు. డి.ఇ.ఓ.పై చర్య తీసుకొంటున్నాము. సుమారు ఒకటిన్నర సంవత్సరం తరువాత వారిని రీఇన్‌స్టేట్ చేశాము. వారికి నాన్ ఫోకల్ పాయింట్‌లో పోస్టింగ్ ఇచ్చాము. వారిపై ఛార్జెస్ కూడా ఫ్రేమ్ చేశాము. ముఖ్యమైన సమస్య అయిన 'గ్యాప్ పిరియడ్' ఐదు రోజుల నుండి 158 రోజుల వరకు ఉంది. దీనిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి. దీనికి సంబంధించి ఆర్థిక మరియు జి.ఏ.డి.శాఖలతో సంప్రదించి, టీచర్స్‌కి తప్పకుండా న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : గ్యాప్ పిరియడ్ కన్‌డోన్ చేయడంలో ఉన్న అభ్యంతరం ఏమంటే ? Who is responsible for this gap period అనే కాలమ్ ఉంది. D.E.O. is responsible అని వ్రాయాలి. అలా వ్రాయడానికి, ఇప్పుడు ఉన్న డి.ఇ.ఓ. గార్కి ధైర్యం లేదు. అలా వ్రాయించడానికి మంత్రి గార్కి ఆలోచన లేదు. అది వ్రాస్తే గ్యాప్ పిరియడ్ సమస్య నెల రోజుల్లో పరిష్కారమౌతుంది. అది వ్రాస్తారా?

శ్రీ దామోదర్ రాజనరసింహ : రామిరెడ్డి గారు మాట్లాడుతూ, ఇప్పుడు ఉన్న డి.ఇ.ఓ.కి ధైర్యం లేదని, మంత్రి గారు పట్టించుకోవడం లేదని అన్నారు. ఏ అధికారి అయితే ఇంత ఘూరంగా అన్యాయం చెశారో... ఖచ్చితంగా ఈ ప్రభుత్వానికి అధికారం ఉంది. వారిని సస్పెండ్ చేశాము. ఛార్జెస్ ఫ్రేమ్ చేశాము. దానికి తోడు, ఈ గ్యాప్ పిరియడ్ ఉన్న టీచర్లు, వారికి కూడా ఈ ఫైనాన్స్, జి.ఏ.డి. శాఖల వారితో సంప్రదించిన తరువాత, వారికి కూడా న్యాయం చేస్తానని తెలియజేస్తున్నాను.

**వైద్యుల సేవలను ఉపయోగించుట**

ప్రశ్న నెం.23. (1123)

శ్రీ జి. తిప్పేస్వామి

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎంబిబిఎస్, ఎంఎస్, ఎండి పుర్తి చేసిన ప్రతి వైద్య విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చు చేస్తున్న వ్యయం ఎంత :

ఆ) ప్రభుత్వ ఆసుపత్రులలో వారి సేవలను వినియోగించుకోవడం తప్పనిసరి చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి )**

అ) ప్రభుత్వం ప్రతి ఎంబిబిఎస్ విద్యార్థిపై రూ. 20 లక్షలు, ఎంఎస్/ఎండి విద్యార్థిపై రూ.2 లక్షలు చొప్పున వంతున వ్యయాన్ని భరిస్తున్నది.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

★★★

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని పి.హెచ్.సి. సెంటర్స్‌లో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత, వేలాది డాక్టర్లను నియమించినా, పి.హెచ్.సి.ల్లో డాక్టర్లు లేరు. మంత్రి గారు చెప్పినట్లు, ఒక విద్యార్థి ఎమ్.బి.బి.ఎస్. చదవాలంటే, ఆ విద్యార్థిపై రూ.20 లక్షల నుండి 25 లక్షల వరకు ప్రభుత్వం ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తోంది. ఈ ప్రజాధనాన్ని వారు వినియోగించుకొని, మంచి చదువు చదువుకొని, విదేశాలకు వెళ్లడం, లేదా ప్రైవేటుగా పనిచేసుకోవడం, ప్రైవేటు నర్సింగ్ హోమ్స్ పెట్టుకోవడం అన్నది ఎంత దుర్భరమైన పరిస్థితో మీరు ఆలోచన చేయాలి. వారు ఎమ్.బి.బి.ఎస్. చదివి, ఒక క్లీనిక్ పెట్టుకొని, లక్షల కొలది డబ్బు సంపాధించడం ముఖ్యం కాదు. నేను చాలా ఆవేదనతో చెపుతున్నదేమంటే, మా మడకశిరలో దాదాపు 25, 30 మంది డాక్టర్లు ఉండాల్సి ఉంటే, కేవలం నలుగురైదుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ఎవర్ని పోస్ట్ చేసినా వారు రారు. అప్పాయింట్‌మెంట్ తీసుకొని లీవ్ పెట్టి వెళ్లిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల దుస్థితి అది. ఈ సభలో ఒక రిజొల్యూషన్‌ని పాస్ చేయండి. ఎమ్.బి.బి.ఎస్. ఎవరైతే చదివారో, అటువంటి వారు కనీసం ఐదు సంవత్సరాలైనా, పది సంవత్సరాలైనా, ప్రభుత్వ సేవలను వారు ఖచ్చితంగా సాగించాలి. ప్రభుత్వ సేవలో ఉంటేనే వారికి ఎమ్.బి.బి.ఎస్. డిగ్రీ ఇస్తామని ఈ సభ ద్వారా ఒక రిజొల్యూషన్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి : అధ్యక్షా, ఇతర రాష్ట్రాల్లో, ఏ రాష్ట్రంలో అయినా రెండేళ్లు, నాలుగేళ్లు గ్రామీణ ప్రాంతాల్లో డాక్టరు సర్వీస్ తప్పక చేయాలనే నిబంధన ఉందా? నాకు తెలిసినంత వరకు జమ్మూ, కాశ్మీర్‌లో ఆ నిబంధన ఉంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా తప్పకుండా రెండు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాల్లో డాక్టరు సర్వీస్ తప్పక చేయాలనే నిబంధన పెట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లు ఉద్యోగాలు చేయడానికి ఎందుకు ఇష్టపడడం లేదంటే, కార్పోరేటు ఆసుపత్రుల్లో, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇచ్చేంత వేతనం, ఇక్కడ ఇవ్వకపోవడమే ముఖ్య కారణమని తెలియజేస్తున్నాను. ఇదే కాక, వారి పిల్లల చదువు, ఇతర సౌకర్యాలు లేక వారు గ్రామీణ ప్రాంతాలకు వచ్చి పనిచేయడాని వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం

ఈ దిశగా వారికి ఇన్‌సెన్టీవ్‌లు గానీ, స్పెషల్ ప్యాకేజీలు గాని ప్రకటిస్తే వారు పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయవచ్చు. కనీసం మూడు సంవత్సరాలు పనిచేసేట్లు ఏదైనా ఆలోచన చేస్తుందా? స్పెషల్ ఇన్‌సెన్టీవ్‌లు ఇస్తే తప్పకుండా వారు ముందుకు వస్తారని తెలియజేస్తున్నాను. సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజీ, బెంగుళూరులో వారు, కంపల్సరీగా ఒక సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయాలనే ప్రతిపాదన ఉంది. దాన్ని యింప్లిమెంట్ కూడా చేస్తున్నారు. ఆ తరహాలోనే మనం ఇక్కడ యింప్లిమెంట్ చేస్తే గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవ చేసిన వారమౌతామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, పి.హెచ్.సి. సెంటర్లలో డాక్టర్ల కొరతను తీర్చడానికి ప్రభుత్వం సమాయత్తమైంది. పి.హెచ్.సి.ల్లో పనిచేయడానికి గాను 1200 మంది డాక్టర్ల నియామకాలు చేయడం జరిగింది. అదే విధంగా డాక్టర్లు రెండు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు తప్పకుండా పనిచేయాలనే నిబంధన పెట్టమని సభ్యులు సూచనలు చేశారు. ఈ ఎమ్.బి.బి.ఎస్. డిగ్రీ ఇవ్వడానికి ముందు, వైద్య విద్యా సేవలు ఉపయోగించుకోడానికి ఒక సంవత్సరం రూరల్ ఏరియాల్లో పనిచేయాలనే ఒక ప్రతిపాదన ను సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపించడం జరిగింది. అది ఇంకా పరిశీలనలో ఉంది. దాని గురించి పేరంట్స్ మరియు స్టూడెంట్స్‌తో మాట్లాడడానికి ఒక కమిటి వేసి, రాష్ట్రం మొత్తంమీద పంపించడం జరిగింది. తిరుపతిలో వారంతా కూడా కలవడం జరిగింది. ఈ రిపోర్టుని సెంట్రల్ గవర్నమెంట్‌కి తీసుకువెళ్లడం జరిగింది. వారు పరిశీలించి చర్యలు తీసుకొంటారు. మన స్టేట్‌లో ఈ విధమైన ప్రతిపాదన ఏమీ లేదు. హౌస్ సర్జన్ చేసేప్పుడు, మూడు నెలలు తప్పనిసరిగా రూరల్ ఎరియాల్లో పనిచేసే ప్రతిపాదన ఉంది. స్టేట్ గవర్నమెంట్‌లో ఇటువంటిది లేదు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రతిపాదిస్తోంది. ఎమ్.సి.ఐ. రూల్ ప్రకారం ఇక్కడ చదువుతున్న విద్యార్థిపై 20 లక్షలు కాక బిల్డింగ్‌లకు అదనపు ఇక్విప్‌మెంట్‌కి మరో 5 లక్షలు కూడా ఖర్చు చేయడం జరుగుతోంది.

ఉ. 11.10

రూ. 20 లక్షలే కాకుండా, అదనంగా రూ. 5 లక్షలు గౌరవ సభ్యులు అడిగినది అంతా బాగేనే ఉంది. కాని తిరుమలలో ఇప్పుడు ఇంజినీరింగ్ చాలా మంది చదువుతున్నారు. ఇంజినీర్స్ అవుతున్నారు. చాలా మంది ఫారిన్ కంట్రీలకు వెళుతున్నారు. అదే విధంగా డాక్టర్సును కూడా ప్రభుత్వం తను డబ్బు ఖర్చు పెట్టి చదివిస్తున్నది. వారిలో కొంత మంది హ్యూమానిటీ గ్రౌండ్సులో టౌన్సుకు వెళ్లి పని చేస్తున్నారు. డాక్టర్సులో చాలా మందిని ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి రిక్రూట్ చేయడం కూడా జరుగుతోంది. అందుకు ఎంతోమంది వస్తున్నారు. అప్లికేషన్సు వేస్తున్నారు. అందులో కొంత మంది పని చేస్తున్నారు. కొంత మంది పోస్టులలో చేరుతున్నారు. మరి కొంతమంది వెళ్లిపోతున్నారు. ఇదంతా వారి వారి సొంత అభిప్రాయాలనుబట్టి ఉంటుంది.

కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తర్వాత, వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వైద్యరంగానికి చాలా పెద్దపీట వేయడం జరిగింది. అన్ని రకాలుగా మంచి నిర్ణయాలు తీసుకుని అందరికీ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతోనే ఇది చేయడం జరుగుతోంది.

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, నేను అబ్జెక్ట్ చేస్తున్నానండీ. మంత్రి గారూ, దానికీ దీనికీ పొంతన పెట్టకూడదు. పొంతన లేదు. ఇంజినీరింగు వేరు, ఎంబిబిఎస్ వేరు. వైద్యరంగం పరిస్థితులు

వేరు. సార్, ఈ రోజు మన రాష్ట్రంలో పిహెచ్ సిలలో ఒక్క డాక్టరు కూడా ఉండటం లేదండీ. ఈ రోజు మీకు అధికారం లేకపోతే కనీసం ఈ విషయమ్మై ఒక రెజల్యూషన్ చేయండి. ఎంబిబిఎస్ చదివిన విద్యార్థి కనీసం 5 సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో సర్వీసులో ఉండాలని, అక్కడ వైద్యం చేయాలని ఒక రెజల్యూషన్ చేయండి.

(అంతరాయం)

డాక్టర్ ఆర్. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ మెడికల్ స్టూడెంట్సుగాని, తర్వాత గ్రాడ్యుయేట్సు గాని, పోస్టు గ్రాడ్యుయేట్సుగాని , ఎమ్మెస్‌లు గాని, ఇంజినీర్సు గాని, ఏమవుతున్నారంటే కర్ణాటక స్టేట్‌లో కంపల్సరీ రెండు సంవత్సరాల పాటు రూరల్‌లో పోస్టింగు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో పోస్టింగ్ చేసినా కానీ ఎవరూ వెళ్లడం లేదు. So, it becomes necessary to implement it. There should be a specific rule asking the students who opt for MBBS education to go to the rural areas and work there at least for 5 years. If they do not do that, the coast incurred on their education should be recovered from them.

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో మెడికల్ కోర్సు అయిన తర్వాత కంపల్సరీ పనిచేయాలనే నిబంధన ఉన్నట్లు ఎక్కడా మాకు సమాచారం లేదు. అటువంటి నిబంధన ఏ రాష్ట్రంలోనైనా ఉంటే ఈ రాష్ట్రంలో కూడా తప్పకుండా అమలు చేస్తాము అధ్యక్షా.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఆల్ రెడీ రెండు సంవత్సరాలు ట్రైబల్ ఏరియాలో గాని, మూడు సంవత్సరాలు గ్రామీణ ఏరియాలలోగాని పని చేసిన వారికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులో చేరడానికి ఈ గవర్నమ్మెంటు అవకాశం కల్పించింది. వీరు చదువు పూర్తి చేసిన తర్వాత కనీసం 5 సంవత్సరాలు ఇక్కడ గవర్నమెంటులో పని చేయవలసి ఉంది. లేనట్లైతే వారు రూ. 20 లక్షలు తిరిగి చెల్లించవలసి ఉంది అనే నిబంధన మటుకు ఉంది.

( అంతరాయం )

(At this juncture, more Members requested the Chair to allow them to contribute their views. )

MR. CHAIRMAN: (addressing Sri G. Thippe Swamy) : You come in a different form. I will allow half-an-hour discussion on this.

(అంతరాయం )

**ఎత్తిపోతల పథకాలకు విద్యుత్తు**

ప్రశ్న నెం . 24 (1131)

సర్వశ్రీ అనుముల రేవంత్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, దాడి వీరభద్ర రావు : గౌరవ భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఇప్పటి వరకు మంజూరు చేసిన ఎత్తి పోతల సాగు నీటి ప్రాజెక్టులు ఎన్ని?

ఆ) ఈ ప్రాజెక్టులకు అవసరంకాగల విద్యుత్ పరిమాణం ఎంత?

ఇ) అదనపు విద్యుత్ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)

అ) రాష్ట్రంలో ఇప్పటి వరకూ 23 ఎత్తిపోతల సాగునిటి పథకాలను మంజూరు చేయడమయింది.

ఆ) 24 ఎత్తిపోతల సాగునిటి పథకాల కోసం అవసరమైన మొత్తం విద్యుత్ పరిమాణం 6407.32
ఎండబ్ల్యులు.

ఇ) విద్యుత్ ఉత్పత్తి కోసం కొత్త ప్రాజెక్టులను ఎపిజెన్‌కో ఉద్దేశిస్తున్నది. ఇవి ఎత్తిపోతల సాగునీటి
పథకాల అవసరాలను తీరుస్తాయి.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఈ రోజు రాష్ట్రంలో విద్యుదుత్పత్తిలో సగభాగం దాదాపుగా ఈ లిఫ్టు ఇరిగేషన్సుకోసం అవసరం అవుతుంది. మంత్రి గారు సి కి ఇచ్చిన సమాధానం అస్పష్టంగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి కోసం కొత్త ప్రాజెక్టులను ఎపిజెన్‌కో ఇస్తున్నది. ఇవి ఎత్తిపోతల సాగునీటి పథకాల అవసరాలను తీరుస్తాయి అని ఉంది. అసలు ఇప్పటి వరకూ ఏఏప్రాజెక్టులలో పనిని చేపట్టడం జరిగింది? అవి ఎప్పటిలోగా పూర్తి అవుతాయి? ప్రత్యేకంగా లిఫ్ట్ ఇరిగేషన్ కోసం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు చెప్పాలి అధ్యక్షా. తర్వాత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4 మెగా విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, ఏవైతే లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులున్నాయో వాటికి ప్రత్యేకంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి వాటికి ఉచిత విద్యుత్‌ను ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ నాలుగింటిలో ఈరోజు వరకూ ఏ ఒక్క ప్రాజెక్టులో అయినా పని ప్రారంభం అయిందా? లేక ప్రాజెక్టు రిపోర్టులు అయినా తయారు చేసుకున్నారా? వీటి కోసం కనీసం డాక్యుమెంటరీ వర్కు అయినా మొదలు అయిందా? ఆ విషయాలపై మంత్రి గారిని స్పష్టంగా సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, హంద్రీ నీవా , సుజల స్రవంతి మెయిన్ కెనాల్ మీద ఎన్ని ఎత్తిపోతల పథకాలున్నాయి? బ్రాంచి కెనాల్ మీద ఎన్ని ఎత్తిపోతల పథకాలున్నాయి? ఎన్ని మెగావాట్సు విద్యుత్ కావాలి? శ్రీశైలం ప్రాజెక్టు నుండి వీటన్నింటికీ విద్యుత్ ఇస్తామని జెన్కో చెప్పిన మాట వాస్తవమేనా? ఇస్తే ఎంత ఇస్తారు? వారు మొత్తం ఎత్తిపోతల పథకాలు 23 అంటున్నారు. ఇది వాస్తవం కాదేమో అనిపిస్తోంది. ఎందుకంటే , ఈ వెన్ 100 మీద 52 ప్లస్ కరెంటు 64 వరకూ ఉన్నట్లు నాకు గుర్తు. కాబట్టి 23 కరెక్టో కాదో మంత్రి గారు ఒకసారి చూసుకోవాలని కోరుతున్నాను. ఎన్ని ఎత్తిపోతల పథకాలో కరెక్టుగా చెప్పి, ఎంత అదనంగా వ్యవసాయం, సాగునీటికి వస్తున్నది, లబ్ధి పొందే రైతులకు అదనంగా వసూలు చేసే ఆలోచన ఉందా, లేక ఫ్రీగా ఇస్తారా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : సార్, ఈ ప్రశ్నతోబాటు మరొక ప్రశ్నండీ. అసలు ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదా , రైతులదా? రైతులే నిర్వహణా బాధ్యత వహించాలని

ప్రభుత్వం చెప్పినట్లుగా ఉంది. అసలు బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలండీ. కాబట్టి దాని మీద కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు ఏ ఏ ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా ఏ విధంగా తీసుకు వస్తున్నారు అని అడిగారు. ఉత్పత్తి గురించి అడిగారు. ఇది ఉత్పత్తి అన్నది నీటి పారుదల శాఖకు సంబంధించింది కాకపోయినా కూడా మేము ఎపి జెన్కో నుండి సమాధానం తీసుకున్నాము. 2007-2008 సంవత్సరానికి ఇప్పటికే 288 మెగావాట్సు ఉత్పత్తి జరుగుతోంది. 2008 నుంచి 2011–12 వరకూ అంటే 11 వ పంచవర్ష ప్రణాళిక వరకూ విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ 500 మెగావాట్సు, కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ 500 మెగావాట్సు , రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ 210, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 500, కాకతీయ రెండవ ఫేజ్ 600 మెగావాట్సు, రాయలసీమ 4 వ దశ 600, కృష్ణపట్నం 800, మొత్తం థర్మల్ పవర్ స్టేషన్సు 3,981 మెగావాట్సు, అదే విధంగా హైడ్రోపవర్‌లో 1089 మెగావాట్సు , అలాగే గ్యాస్ బేస్డ్‌లో 2 వేల 100 మెగావాట్సు, మొత్తం 7 వేల 109 మెగావాట్సు ఉత్పత్తి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లుగా, పనులు చేస్తున్నట్లుగా మాకు జెన్కో నుంచి వచ్చిన సమాచారం.

ఉ.11.20 & 11.30

అదేవిధంగా 12వ ప్లాన్‌లోపల 2012-13 క్రిష్ణపట్నం, 2013-14లో పోలవరం, 2014-15లో పోలవరం మిగతా మూడు యూనిట్స్ మొత్తం 1836 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ఉపక్రమించినారని ఈ సమాధానం వచ్చింది. ఈ విధంగా మొత్తం 8,945 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్త, అందులో 7,109 మెగావాట్లు మాత్రం 2011-12 నాటికి పూర్తి చేసే విధంగా జెన్కో కార్యక్రమాలు తీసుకుంటున్నది. ఈ రకంగా ఇప్పుడు శాంక్షన్ చేసిన ప్రాజెక్టులన్నింటికి కూడా, మనకు కావలసినది 6,100 పైచిలుకు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి. ఈ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా 6407.32 ఇవి విద్యుత్ సరఫరాకు సాధ్యమేనని, సమస్యలేదని ఎ.పి జెన్కో మనకు సమాచారం అందించింది.

అదేవిధంగా, హైడల్ పవర్‌లో ఒరిజనల్‌గా ఈ ఉత్పాదకతకు, హైడల్ పవర్ నుంచి డెడికేటెడ్ పవర్ ఇద్దామనే ఆలోచన ప్రభుత్వ పరిశీలన చేసింది. ఇప్పుడు, ఈ ఉత్పాదనకు సంబంధించిన అన్ని విషయాలు కూడా జన్కో చూస్తుంది కాబట్టి, సపరేట్ ప్రశ్న వేసినట్లయితే, పూర్తి వివరాలు కూడా వస్తాయి. ఇక రెండవది, ప్రాజెక్స్ విషయంలో అడిగారు. లిఫ్ట్ ఇరిగేషన్ సంఖ్య 23గా వుంది. నాకు తెలిసినంతమేరకు ఎక్కువ ఉన్నాయనే మాట సభ్యులు ప్రస్తావించారు. ఈ మొత్తం 23 ప్రాజెక్టులు. ఇందులో పుష్కర, తాడిపూడి, వెంకటనగరం, జంఝావతి, హెచ్.ఎన్.యస్.యస్, గండికోట, అలీ సాగర్, గుప్పా ఎత్తిపోతల, చౌటపల్లి, హనుమంతరెడ్డి, రాజీవ్ లిఫ్ట్, భీమ, ఎ.యం.ఆర్.పి, జవహార్ లిఫ్ట్, మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్, కోయిల్ సాగర్, చొక్కారావ్, దేవాదుల, శ్రీపాదసాగర్, రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్, దుమ్ముగూడెం, ప్రాణహిత చేవెళ్ల. ఇవి, ప్రాజెక్టుల పేర్లతోటి మొత్తం 23 అని ప్రస్తావించాను. ఒక్కొక్క ప్రాజెక్టులోపట అవసరమైన మేరకు వివిధ దశలలో పూర్తి స్థాయి ఆయకట్టుకు వచ్చేవరకు, లిఫ్టల సంఖ్య వ్యక్తిగత అంటే, ఆ ఒక్కొక్క ప్రాజెక్టులో ఇమిడి ఉన్నాయి. ఇవేమో ప్రాజెక్టుల వారీగా చెప్పాను. ఒక్కొక్క ప్రాజెక్టులోపట, ఎత్తిపోతలు ఎన్ని ఉన్నాయనే వివరాలు తప్పనిసరిగా సభ్యులకు అందజేస్తాను.

ముఖ్యంగా హెచ్.ఎన్.యస్.యస్ విషయంలో సభ్యులు ప్రత్యేకంగా అడిగారు. ఇందులో ఫేజ్-1, ఫేజ్-2 రెండు కలిపి 6 లక్షల 11 వేల ఎకరాలకు గాను. అదేవిధంగా దీనికి కావలసిన విధ్యుత్ శక్తి 385.98 మెగావాట్లు అవసరమని నిర్ణయించడం జరిగింది, వాడుకోవడం జరుగుతుంది. ఇక, మూడవ ప్రశ్న నిర్వహణ గురించి సభ్యులు సీతారాములు గారు అడిగారు. మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ పరిధిలోకి వచ్చే ఎత్తిపోతల పథకాలన్నింటికి కూడా ప్రభుత్వమే నిర్వహణ తీసుకోబోతున్నది. దీని గురించి ఏమాత్రం అపోహ ఉండడానికి ఆస్కారం లేదు.

శ్రీ చేరుపల్లి శీతారాములుః నాగార్జున సాగర్ క్రింద 41 లిఫ్టులున్నాయి సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : చెపుతాను, మీకు అనుమానం ఎందుకు వచ్చిందో కూడా నాకు తెలుసు. 10 వేల ఎకరాలకు పైచిలుకు ఎత్తిపోతల పథకాలన్నింటికి కూడా, ప్రభుత్వమే ఈ క్రొత్త ప్రాజెక్టులన్నింటిలో కూడా నిర్వహణ చేస్తుంది. రైతులకు నీరు అందిస్తుంది. ఇందులో రైతుల ప్రమేయం ఏమి ఉండదు. విద్యుత్ కూడా ఉచిత విద్యుత్తే. అందుకోసం, ఈ సమస్య ఈ ప్రాజెక్టులకు సంబంధించింది కాదు.

శ్రీ చేరుపల్లి శీతారాములు : అధ్యక్షా, నాగార్జున సాగర్ క్రింద 41 లిఫ్టులున్నాయి. వాటి విషయం ఏమిటి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వాటి విషయంలో మీరు, వేరే ప్రశ్న వేసినట్లయితే సమాధానం వస్తుంది, అది ఈ ప్రశ్నకు వర్తించదు.

మిష్టర్ ఛైర్మన్ : ఆయన ఈ ప్రశ్నకూడా వేయలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులకు సమాధానం ఇవ్వడానికి కాని, ఇవ్వకూడదని గాని ప్రభుత్వానికి ఏమి అభ్యయంతరం లేదు. కాని ఇది భారీ మరియు మధ్యతరహా శాఖకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ల ప్రశ్నలో భాగంగా నేను సమాచారం అందచేశాను. అది ఎ.పి.ఐ.డి.సికి వేరే మంత్రిత్వ శాఖ వుంది, దానికి సంబందించి ప్రశ్న వస్తే మొత్తం వివరాలు అందజేస్తాము.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి : అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషన్‌లకు ప్రభుత్వం, డెడికేటెడ్ పవర్ లైన్స్ వేసి, ప్రత్యేకమైన పవర్ లైన్స్ వేసి కరెంట్ ఇస్తామన్నారు. ఎందుకంటే లిఫ్ట్ ఇరిగేషన్లు, వర్షాకాలం వరదలు వచ్చినప్పుడు మాత్రమే లిఫ్ట్ చేయాలి. దానికి డెడికేటెడ్ పవర్ లైన్స్ వేసి విద్యుత్ ఇస్తే తప్ప, ఈ ప్రాజెక్టులు నడవవు. ఇప్పుడు మేజర్ ఇరిగేషన్‌లో ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం, దాదాపుగా అమలులోకి వస్తున్నాయని మంత్రిగారు ఒక ప్రక్కన చెపుతున్నారు. రెండో ప్రక్కన విద్యుత్ ఏర్పాటు కార్యక్రమాలు ఇప్పుడు మొదలు పెడుతున్నాం 2011 సంవత్సరం వరకు కొనసాగుతుందని అంటున్నారు. ఈ విద్యుత్ ప్రత్యేకంగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ల కోసమే జెన్కో వాళ్లు తయారు

చేస్తున్నారా? లేకపోతే రాష్ట్రం మొత్తం అవసరాల కోసం ఈ విద్యుత్‌ను తయారు చేస్తున్నారా? అది స్పష్టంగా చెప్పడం లేదు. 23 లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ఎన్నిటికి డెడికేటెడ్ పవర్ లైన్స్ వేసి, ఎక్కడ నుంచి ఈ 6,407 మెగావాట్ల విద్యుత్‌ను ఎక్కడి నుంచి ఇస్తారో, స్పష్టమైన సమాధానం మంత్రిగారి నుండి తమ ద్వారా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇందులో కొంత అవగాహన అవసరమని నేను భావిస్తున్నాను.

మిష్టర్ ఛైర్మన్ : ఆయన స్టడీ చేసుకొని వచ్చినారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఫర్వాలేదు, ఇప్పుడు ఈ మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్స్ ఏవైతే ఉన్నాయే. వీటన్నింటికి కూడా ప్రత్యేకంగా ట్రాన్సిమిషన్ లైన్స్ ఎ.పి ట్రాన్స్‌కో వాళ్లు వేస్తున్నారు. దీనికి వేరే లైన్స్‌తో సంబంధం లేకుండా, 33 కె.వి సబ్–స్టేషన్లు, 132 కె.వి సబ్–స్టేషన్లు ఇందులో ఇమిడివున్నాయి. అందుకోసం ఇది డెడికేటెడ్ పవరా, లేకపోతే మిగతావాటితో వుందా అనే అనుమానం రావలసిన అవసరమే లేదు. ఇది ప్రత్యేకమైన లైన్ల ద్వారా ఇస్తున్నది. ఇక, గతములో నాగార్జున సాగర్ విషయంలో మిగతా లిఫ్ట్ ఇరిగేషన్లలో ఉన్న వాటికి, ఎ.పి.ఐ.డి.సి తరపున సమాధానం వస్తుంది. నాకు తెలిసిన సమాచారం సబ్జెక్ట్ టు కరెక్షన్, వాటికి కూడా 16 గంటల కోసం గతములోనే ప్రభుత్వం డెడికేటెడ్ లైన్స్ ద్వారా సరఫరా చేయాలనే నిర్ణయం తీసుకొని, చాలా వాటిల్లో కూడా పూర్తి చేసిన అంశం నాకు తెలుసు, వివరాలన్నీ వేరే ప్రశ్న ద్వారా వస్తాయి.

## రాష్ట్రంలో జల మార్గాలు

ప్రశ్న నెం. 25 (780) శ్రీ బి.కమలాకర్ రావు,

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, పోర్టులు, ఎయిర్ పోర్టులు, సహజ వాయువుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వాటర్‌వేస్‌ను అభివృద్ధిపరచడం కోసం సాధ్యాసాధ్యతలపై అధ్యాయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా ఏజెన్సీలను నియమించిందా:

ఆ) ఆ ఏజెన్సీలు ప్రభుత్వానికి నివేదికలను సమర్పించాయా:

ఇ) అయితే, ఆ వివరాలేమిటి, వాటిపై తీసుకునన చర్య ఏమిటి?

మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, పోర్టులు, ఎయిర్ పోర్టులు, సహజ వాయువుల శాఖ మంత్రి

(శ్రీ యం.వెంకటరమణారావు).

అ) అవునండి. రాష్ట్రంలోని గోదావరి, కృష్ణా నదుల డెల్టా కాలువలలో ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌ను అభివృద్ధిపరచడం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత పథకం క్రింద టెక్నో–ఎకనామిక్

ఫీజిబిలిటీల కోసం సాధ్యాసాధ్యాలను అధ్యాయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన మెసర్స్ రైట్స్ లిమిటెడ్ వారికి 30.08.2006 న సర్వే చేయమని ప్రపోజల్స్ ఇవ్వడం జరిగింది.

ఆ) లేదండి.

ఇ) టెక్నో-ఎకనామిక్ సాధ్యాసాధ్యాల అధ్యాయనం కొరకు ఏప్రిల్ 2008 చివరినాటికి పూర్తి కాగలదని భావించడమయింది.

Sri B. Kamalaker Rao: The Government of India had proposed to State Government in 2003 for having water ways. Mr.K.V. Rao, my friend was Secretary of the Department, he wrote to Government of Andhra Pradesh for making proposals so that the Government of India would sanction. Sir that letter has been recently attended by this Government. There are two important water ways which are very very feasible and possible; one is from Badrachalam to Rajahmundry and the other is from Vazeerabad to Vijayawada Sir, there are apprehensions ie., the water projects come up in these areas, the Government of Andhra Pradesh may object that is the doubt that people are having in the fields. Sir, in fact I have requested Mr. Ponnala Laxmaiah, who happened to be my friend that this is related to you also. I requested him to be here to interrelate this answer. That's what I wanted to get to the notice of the Chairman now. Sir, the important factor is that, water transport is the cheapest to the country and we are getting the funds from the Centre to the State and centre is the beneficiary. What ever funds we have to get from the centre, the Government of Andhra Pradesh has to be more careful in getting. Sir, when we are talking about the progress in other fields, why we are lying behind it? Despite the parting from Central Government, our Government is not acting to get the benefits from the Central Government. Sir, I request the minister and the Government through you, to immediately receive it and now the report is coming at the end of this year. There is a provision in the current budget of the Central Government for giving the funds to the State Government. But we are not completing the feasible studies and we are not able to claim this money.

శ్రీ యం.వెంకటరమణారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులడిగిన అంశాలలో, రెండు విధానాలు వున్నాయి. ఒకటి రాష్ట్ర పరిధిలో ఉన్న జల రవాణాను అభివృద్ధి చేయడానికి సంబంధించిన అంశం ఒకటైతే. రెండవది, జాతీయ స్థాయిలో ఉన్న నేషనల్ వాటర్ వేస్‌కి సంబంధించి అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని. దాంట్లో, గౌరవ సభ్యులు అడిగినట్లు క్రిష్ణా నదిమీద ఉన్న వజీరాబాద్ నుండి విజయవాడ వరకు కానివ్వండి. గోదావరి మీద ఉన్న భద్రాచలం నుండి రాజమండ్రి కానివ్వండి. ఇవన్నీ కూడాను కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నటువంటి అంశాలివి. వీటిని కూడా ఫైనలైజ్ చేస్తూ, ఒక అధారిటీని తీసుకువచ్చి, వాటన్నింటిని అభివృద్ధి చేయాలనే ఆలోచనతోటి కేంద్ర ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. వాటికి సంబంధించి కొంత రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కూడా కొన్ని తీర్మానాలు చేయవలసిన అవసరం వుంది కాబట్టి. కేంద్ర ప్రభుత్వం నుండి సంబంధిత సమాచారం వచ్చిన వెంటనే, తద్వారా సభ్యులడిగిన అంశాలన్నిటిపై కూడా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నారు.

శ్రీ బి.చెంగల్ రాయుడు: అధ్యక్షా, ఈ మధ్య నేను దుబాయికి వెళ్లి వచ్చాను. బాంబే నుంచి దుబాయికి వాటర్ మిలన్, దోస ఇక్కడ నుండి 100 టన్స్ తీసుకెళ్లుతున్నారు, అక్కడ నుంచి

ఖర్జూరం తీసుకువస్తున్నారు. కాస్ట్ వచ్చేసి, రు.2.50 పైసలు పడుతున్నది. మనం వేరే రూట్లో పోతే టన్నుకు రూ.7.50 పడుతున్నది. చీపెస్ట్ అనే పదం ఉపయోగించడం వల్ల నేను ఇది మాట్లాడాలి అనిపించింది. అంతకన్నా వేరే ఉద్దేశం కాదు. ఇక్కడ ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలన్నీ చాలా తగ్గేదానికి అవకాశాలున్నాయి. మొత్తం అమౌంట్ కేంద్ర ప్రభుత్వం భరించేదానికి అవకాశం వుంది కాబట్టి. మనం జల యజ్ఞం, మహా జల యజ్ఞంలో కూడా ఈ ట్రాన్స్‌పోర్టేషన్ శ్రద్ధతో చూడవలసిన అవసరం వుందని, నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇంకొకటి , వర్షాకాలంలో హైదరాబాద్‌లో రెండు, మూడు బోట్‌లు పెడితే మనమందరం ఫ్రీగా రాగలుగుతామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు కమలాకర్‌గారు ఏదైతే ప్రపోజల్స్ చేసినారో, ఇది చాలా చీపెస్ట్ ట్రాన్స్‌పోర్ట్. నంబర్-1 పొల్యూషన్ ఉండదు. నంబర్-2 ఎలక్ట్రిసిటీ గాని, కోల్ గాని ఎక్కువ ఉపయోగించుటకు అవకాశం లేదు. కాబట్టి గోదావరీ మీద క్రిష్ణా మీద బాగా అవకాశం వుంది. ఎందుకంటే, రామగుండం నుంచి మొదలుకొని సముద్రం వరకు ఏదైతే వుందో, కోల్, రైస్, కలప ట్రాన్స్‌పోర్టేషన్‌కు బాగా ఉపయోగ పడుతుంది. దానికని, we have given proposals to Chief Minister నేను, నర్సిరెడ్డిగారు ఇచ్చినాము. మూడు బ్యారేజెస్ కట్టి, మొత్తం గోదావరి అంతా కూడా వాటర్ వేస్ డెవలప్‌చేసి, ఈ యొక్క navigation facilities కలుగచేయాలి. దాని వల్ల అన్ని విధాల లాభం జరుగుతుందని చెప్పినాము.

అదేవిధంగా క్రిష్ణా నదిలో కూడా, నాగార్జున సాగర్ నుంచి మొదలుపెట్టి, క్రిష్ణా డెల్టా వరకు మొత్తం మూడు బ్యారేజస్ కడితే navigation develop అవుతుంది. ప్రముఖ ఇంజనీయర్ టి.హనుమంత రావుగారు కూడా ఈ ప్రపోజల్స్ ఇచ్చినారు. We have given to Government already, but ఈ రోజు వరకు దాని మీద పెద్ద investigation జరగలేదు. Many people are telling Govt. of India also very keen. Therefore, ఈ యొక్క ప్రపోజల్స్‌ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే investigation చేయించి, ఈ యొక్క వాటర్ వేస్ డెవలప్ చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తుందా? ఎందుకంటే, క్రిష్ణానది ద్వారా మొత్తం సిమెంట్ అంతా ట్రాన్స్‌పోర్ట్ చేయవచ్చు.

శ్రీ యం.వెంకటరమణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కమలాకర్‌రావుగారు, పాల్వాయి గోవర్ధన్ రెడ్డిగారు చెప్పిన మాటలలో వాస్తవాలు ఉన్నాయి. ఇవ్వాళ్ల ఉన్న, ఈ పెరుగుతున్న ట్రాఫిక్ కానివ్వండి. వాతావరణ కాలుష్యం సంబంధించి కానివ్వండి, వస్తున్నటువంటి సమస్యలన్నింటినీ పరిష్కారం చేయడానికి, ఈ వాటర్ నేవిగేషన్‌ను డెవలప్ చేయాలనే ఆలోచనతోటి రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉంది. ఇప్పటికే మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు గోదావరి సంబంధించి డెల్టాలో ఉన్న గోమతి - గోదావరి నదీ ప్రాంతంలో 50 కిలోమీటర్లు. గన్నవరం నది ఒడ్డు కాలువ రాజమండ్రి నుండి సకినేటిపల్లివరకు 90 కిలోమీటర్లు. అలాగే అమలాపురం కాలువ రాజమండ్రి నుండి అమలాపురం వరకు 80 కిలోమీటర్లు. కోటిపల్లి నది ఒడ్డు కాలువ రాజమండ్రి నుండి కాకినాడ వరకు 80 కిలోమీటర్లు. సామర్ల కోటకాలువ 65 కిలోమీటర్లు, పోరంకి కాలువ 90 కిలోమీటర్లు. అలాగే క్రిష్టాడెల్టాకు సంబంధించి మచిలీపట్నం కాలువ విజయవాడు నుండి మచిలీపట్నం వరకు 80 కిలోమీటర్లు. రవీస్ కాలువ విజయవాడ నుండి కైకలూరు దాదాపు 100

కిలోమీటర్లు. మొత్తం 645 కిలోమీటర్లు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఈ కాలువలన్నింటిని అభివద్ధి చేయాలనే ఆలోచనతోటి రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉంది. ఆర్.ఐ.ఏ.డి అధికారులు ఏప్రిల్-2008 వరకు సర్వేచేసి రిపోర్టు ఇవ్వగానే, దానికి సంబంధించి చర్యలు తీసుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం తరపున సిద్దంగా ఉన్నాం.

అలాగే నేషనల్ వాటర్ వేస్‌కి సంబంధించి, నాలుగు భాగాలుగా విడదీసి చేయడం జరిగింది. ఒకటి, గోదావరికి సంబంధించి గౌరవ సభ్యులు అడిగినప్పుడు నేను ప్రారంభంలోనే చెప్పడం జరిగింది. గోదావరి గాని, క్రిష్ణా కానివ్వండి, కొమ్మమూరి కెనాల్, బట్కిగ్రాం కెనాల్ అది కానివ్వండి. ఉత్తర మరియు దక్షిణ బట్కిగ్రాం కెనాల్, ఇందులో నాలుగు భాగాలుగా విభజించి ఫేజ్-1 క్రింద, బట్కిగ్రాం కెనాల్‌ను చినగంజాం నుండి పాండిచేరి వరకు అభివృద్ధి చేయాలనే ఆలోచనతోటి ప్రపోజల్స్ కూడా సిద్ధం చేయడం జరిగింది.

ప్రత్యేకించి, నేషనల్ వాటర్ వేస్‌కి సంబంధించినంతవరకు, పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యే స్థితిలో వుంది. దాదాపు ఈ పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పాస్ అవుతుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. ఆ బిల్లు వచ్చినవెంటనే, రాష్ట్ర ప్రభుత్వం నుండి కన్‌సర్న్ తీసుకొని, ఈ infrastructureతోటి, అలాగే, ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారి కో-ఆర్డినేషన్‌తోటి, ఈ ప్రపోజల్స్ అన్నింటినీ ఫైనలైజ్ చేస్తూ, ఈ కెనాల్ నేవిగేషన్ ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతోటి, మన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు చిత్తశుద్ధితో ఉన్నారనే విషయం కూడా గౌరవ సభ్యులందరికీ తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## PERMISSION TO PRIVATE SCHOOLS

L.C.Q.No. 26 (917)

Sri Gade Srinivasulu Naidu and B.Mohan Reddy,

Will the Minister for School Education be pleased to State:

a) Whether the Government is giving permissions to run Private Un-Aided Elementary Schools / Upper Primary School / High Schools in the State as per G.O.Ms.No.524 and G.O.Ms.No.1 (Education):
b) If so, the district wise details of such Schools functioning in the State:
c) Whether it is fact that with the permission of one educational institution, the managements of those schools are running number of branches; and
d) If so, whether there are any specific guidelines in this regard?

Minister for School Education (Sri D.Rajanarasimha)

a) Yes Sir,
b) District wise details are placed on the table of House
c) No Sir,
d) Instructions were issued to all the Regional Joint Directors of School Education / District Educational Officers in the State to take action as per the Penal Provisions of A.P.Education Act 1 of 1982 by filing FIR against the branch

schools run by private managements on the permission obtained for the other branches, if any vide DSE Proc.Rc.No.1616/B4-2/2004.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, గౌరవ విద్యా శాఖా మంత్రిగారు ప్రయివేటు యాజమాన్యం కోసం ఎన్నో రకాలైన సంస్కరణలను విద్యాశాఖలో తీసుకొస్తున్నారు. వారు ఆ ఒరవడిలో ఎంతో మంచి చేయుత కూడా ఇస్తున్నారు. దానికి వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారి దృష్టికి ఇంకా కొన్ని విషయాలు తీసుకొస్తే, ఇంకా మంచి ఎడ్యుకేషన్ అందిచడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో, ఈ ప్రశ్న వేయడం జరిగింది. అయితే ఒకే ఇన్‌స్టిట్యూట్ పేరుతో బ్రాంచెస్ పెట్టుకుంటూ వెళ్లుతూ ఉండడం వల్ల, ఈ కార్పోరేట్ విద్యా సంస్థలు చాలా ఎక్కువగా ఆక్యుపై చేసి, ఈ మిగతా విద్యా సంస్థలకి ఇబ్బందికరమైన పరిస్థితి, ప్రభుత్వ సంస్థలకు కూడా ఇబ్బందికర పరిస్థితిని క్రియేట్ చేస్తున్నాయి.

ఒక ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్తు హైస్కూలు ఉన్నట్లయితే, ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకునే అవకాశం జీ.వోలో పొందుపరచారు. అదే ప్రభుత్వ హైస్కూలైనట్లయితే, ప్రతి అయిదు సంవత్సరాలకు రెన్యువల్ అవసరం లేదు, పర్మినెంటే రికగ్నిషన్ ఇస్తున్నారు. ఈ వ్యత్యాసం వల్ల మాజిల్లా పరిషత్తు హైస్కూల్‌లో ఉన్న ఉపాధ్యాయులు, ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి ఆర్.జె.డి గారికోసం ఈ రిపోర్టు పంపించుకోవడం, నార్మల్ రూల్స్ పట్టించుకోవడం, టైమైపోతూవుండడం, మళ్లీ రిలాక్జేషన్ కోసం వ్రాయడం జరుగుతూ వుంది.

కాబట్టి, ఏదైతే జి.వో యం.యస్.నెం.524 ప్రకారంగా, జిల్లా పరిషత్తు హైస్కూల్స్‌కు కూడా పర్మనెంట్ రికగ్నిషన్ ఇవ్వడం ఒకటి. రెండవది, ఒక విద్యా సంస్థ పేరుతో, ఉదాహరణకి, మా ఉత్తరాంధ్రలో అనకాపల్లిలో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి, శ్రీకాకుళంలో ఒకటి, విజయనగరంలో ఒకటి ఆ విద్యా సంస్థల పేరుతో నడిపించడం వల్ల, పూర్తి నార్మ్స్ ప్రకారం, ప్లే-గ్రౌండ్ గాని, infrastructureగాని, ప్రతి ఒక్క విద్యార్థికి 6 నుండి 8 స్క్వేర్ ఫీట్ స్థలం ఉండాలనే నిబంధన లేకుండా, ఓవర్ క్రౌడ్‌ని, అక్కడ ఇంక్లూడ్ చేసుకోవడం వల్ల, చాలా ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయి. అన్నిటింకిమించి, ఈ ప్రయివేటు విద్యాసంస్థలు చాలామటుకి గవర్న్‌మెంట్ నార్మ్స్ ప్రకారం ఇచ్చిన హాలిడేస్‌గాని, క్యాలెండర్‌గాని ఏవికూడా పాటించడంలేదు. దాని మీద నియంత్రణ అనేది ప్రభుత్వానికి ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : విద్యా సంస్థలకు సంబంధించి జి.వో ఇస్యూ చేశారు. గవర్న్‌మెంట్ దగ్గరకు వచ్చేసరికి బంధిస్తున్నారు, అంటే మీ ఉద్దేశం, కేవలం, అన్-ఎయిడెడ్ ప్రయివేట్ ఇనిస్టిట్యూషన్స్‌ను డెవలప్‌చేయడమేనా? లేకుంటే ప్రయివేటు ఇనిస్టిట్యూషన్స్‌తోబాటు, గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్‌ను కూడా డెవలప్‌చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు అన్-ఎయిడెడ్ పాఠశాలల గురించి రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ అధికారులందరు

అన్-ఎయిడెడ్ పాఠశాలలకు గుర్తింపు ఎట్లా ఇవ్వాలని ఆలోచిస్తూ ఉన్నారు. కాని, ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కడైతే అవసరం ఉన్నదో, ఎక్కడైతే విద్యార్థులు ఉన్నారో, విద్యార్థులకు అనుగుణంగా రికగ్నిషన్ ఇవ్వడంలో మాత్రం చాలా ఇబ్బందులు పెడుతున్న మాట వాస్తవం. మండల విద్యాధికారులు గాని, ఉప-విద్యాధికారులు గాని, జిల్లా విద్యాశాఖ అధికారులు గాని, ప్రభుత్వ పాఠశాలల గుర్తింపు ఇవ్వడంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వరకు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు 8 వ తరగతి ప్రారంభించడానికి అనుమతి కోరితే, వారు 10 వ తరగతికి వచ్చేవరకు కూడా అనుమతి ఉత్తర్వులు రావడం లేదు. కాబట్టి, దీనికి ఎవరు బాధ్యులు? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రమంతా ప్రభుత్వ పాఠశాలలు ఎక్కడైతే అవసరమున్నదో గుర్తించి. యం.ఇ.వోలకే పూర్తిగా అధికారం ఇచ్చేటట్లుగా, ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అనే దానికి సమాధానం గౌరవ మంత్రిగారినుండి తమ ద్వారా కోరుతున్నారు.

ఉ. 11.40

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: గవర్నమెంటు స్కూలుకి ఎంత దూరంలో మీరు పర్మిషన్ ఇస్తున్నారు, లేదా already ఒక ప్రైవేటు స్కూలుకి ఎంతదూరంలో ఇంకో దానిని అనుమతిస్తున్నారు? ఈ నిబంధన ఏమి లేకుండా ఇష్టమొచ్చినట్లు ఆట స్థలం లేకుండా, ఒక స్కూలు ప్రక్కన ఒకటి, ఇంకొక స్కూలు ప్రక్కన ఒకటి, ఇష్టమొచ్చినట్లుగా అనుమతి ఇచ్చేటప్పటికి చిట్ట చివరగా ఎవరి చేతుల్లో ఎవరు చిక్కుతున్నారని, చిన్న చేపను పెద్ద చేప తిని కార్పోరేటు స్కూళ్లే మిగిలే పరిస్థితులు కల్పిస్తారు. అందువల్ల స్పష్టంగా unaided schoolకు పర్మిషన్ ఇవ్వదలచుకుంటే అక్కడున్న స్కూళ్లనన్నీ మీరు పరిశీలించినట్లయితే ఇంత దూరంలో ఇంతకన్న బాగుంటేనే ఇంకొకటి ఇస్తామనే నిబంధనను పెట్టాలి. పెట్టిన దాన్ని పాటించాలి అని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో 8th Classను ప్రారంభించడానికి అనుమతి కావాలంటే ఎంత ఇబ్బంది అవుతుంది. అదే ప్రైవేటు పాఠశాలలకు అనుమతి automaticగా వస్తుంది. అక్కడ గాలి వుందా లేదా, అసలు వెలుతురు వుందా లేదా, రూములు వున్నాయా లేవా అనేది గమనించడం లేదు. ఇవాళ 731 హైస్కూల్స్ హైదరాబాదు సిటిలో వున్నాయి. ఎన్ని పాఠశాలలకు కనీస గదులున్నాయి, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులున్నారు, టాయ్‌లెట్స్ ఎన్ని వున్నాయనేది చూస్తే, అసలు సగం స్కూల్స్‌కు లేవు. 17,378 స్కూళ్లు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వున్నాయి. గుర్తింపు లేకుండా నడుస్తున్న స్కూళ్లు ఇందులో లేదు. ప్రభుత్వం గుర్తింపు లేకున్నా కూడా పాఠశాలలు నడుస్తావున్నాయి. అవి ఎపుడు బయట పడతాయంటే, ఫిబ్రవరి, మార్చి నెలల్లో పరీక్షలపుడు గుర్తుకు వస్తున్నాయి. అలాంటి స్కూళ్ల సంఖ్య ఎంత? అవి ఇందులో లేవు. రెండవది 7th, 8th classes కొరకు జిల్లా పరిషత్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలలకు అనుమతికి వస్తే, ఉన్నతాధికారులతో మాట్లాడితే, ఉపాధ్యాయులు అక్కర్లేదా, మరి మనం అప్ గ్రెడేషన్ చేసుకుంటూ పోతే, ఎట్లా వస్తాయని అధికారులు అంటున్నారు. నేను ఒప్పుకుంటున్నాను. కానీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అంటు వున్నారు. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో విద్యకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తామని చెప్పి అంటున్నాము. అలాంటప్పుడు మన జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు అనుమతి రావాలంటే ఇబ్బందులు కలుగుతూ వున్నాయి. ఇప్పటికీ పర్మిషన్ల కొరకు విద్యా శాఖలో ఎన్ని స్కూళ్లు ఉన్నాయో అవి చెప్పమనండి. ప్రజా ప్రతినిధులు, రోజు తిరిగి పోతూ వున్నారు. మమ్ములను ఇబ్బంది పెడుతూ

వున్నారు. వసతులు లేని, ఈ ప్రైవేటు పాఠశాలలపై ఏమైనా చర్య తీసుకుంటారా? వారు మన క్యాలెండరును పాటించరు. సెలవులను పాటించరు, మన పరీక్షల విధానాన్ని పాటించరు, అసలు వారి మీద నియంత్రణ ఉందా? ప్రభుత్వానికి నేను మీ ద్వారా విద్యా మంత్రి గారిని వివరణ కోరుతున్నాను.

MR. CHAIRMAN: I am not allowing ప్రతి వారు మాట్లాడితే ఎలా, You understand my problem and the problem of the House. Tomorrow is the last day for the Governor's address, everybody wants to participate in the Governor's address also and everybody wants to put supplementary. How can I do, You are all learned people.

**శ్రీ పి .సుబ్బారెడ్డి:** అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంటు లేదు, మరి ప్రవేటు పాఠశాలలు 17,378 వున్నాయి. మరి వీటికేమున్న ఉచిత కరెంటు ఇస్తున్నారా? స్లాబ్ రేటు మరి ఏవిధంగా పెట్టినారు? ప్రభుత్వం అన్నిటికీ ఉచిత కరెంటు ఇస్తున్నారు కదా? మరి ఈ పాఠశాలలకు ఉచిత కరెంటు ఏమన్నా ఇస్తున్నారా అని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రామిరెడ్డి గారు last,

**శ్రీ డి .రామి రెడ్డి:** అధ్యక్షా, మా మిత్రులందరూ వేసిన ప్రశ్నలు ముఖ్యమైన ప్రశ్నలు. దానికి ఇంకొన్ని add చేస్తున్నాం. మీరు రెన్యూవల్ అనే పేరుతో మొదట ఇచ్చిన వాస్తవమైనటువంటి దాన్ని మరల రెన్యూవల్ ఇచ్చేటపుడు, మరల ఆట స్థలం వుందా, మరల బిల్డింగ్ వుందా, మరల బావి వుందా, మొదటే లేదనే మీరిచ్చారు. మరల రెన్యూవల్ చేసేటపుడు అవే ప్రశ్నలు వేసి, మేనేజ్‌మెంట్ దగ్గర డబ్బులు గుంజటం, జిల్లా పరిషత్ స్కూళ్లను రెఫ్యూజ్ చేయటం, 10th classకు పోయేటపుడు వాడు రికగ్నిషన్ లేకుండా, 7వ తరగతి రికగ్నిషన్ వేసి, టి.సి.లు ఇవ్వడం ఇదంతా అస్పష్టంగా ఉంది. రికగ్నిషన్ ఇచ్చేటప్పుడే అన్ని వుంటే ఇవ్వండి, లేకపోతే మానేయండి, కనీసం టైం పెట్టి ఇంప్రూవ్ చేస్తే ఇవ్వండి లేకపోతే లేదు.

మిస్టర్ ఛైర్మన్ : మంచిది, మినిష్టర్ గారు. రామిరెడ్డి గారు అడిగారు. మేనేజ్‌మెంటును గాని, గవర్నమెంటు స్కూళ్లను కానీ ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. మినిష్టరు గారు మీరు రోజు contactలోనే వుంటారు, but still I want your speech accurately here.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, ప్రశ్న ద్వారా, ప్రభుత్వం నుండి రాబట్టదలచుకున్న జవాబు కొద్దిగా తప్పింది. ముఖ్యంగా ఇవాళ గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న ఏమిటంటే , కొన్ని ప్రాంతాలలో, జిల్లా పరిషత్‌కు సంబంధించిన స్కూల్స్‌కు మీరు రికగ్నిషన్ ఇస్తారా అన్నది. కొన్ని ప్రాంతాలల్లో దాని రెన్యూవల్ అడుగుతున్నారు అన్నది. ఇది యూనిఫార్మ్‌గా లేదు. యూనిఫార్మిటి తీసుకు రావాలి . ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది అనేది ముఖ్యమైన ఉద్దేశం .

**శ్రీ బి.మోహన్ రెడ్డి:** అధ్యక్షా, కొంచెం మంత్రి గారిని ప్రశ్న ఏముందోచూడమనండి. అసలు ప్రశ్న .

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: అదే చూస్తున్నా, అక్కడకే వస్తున్నా, అన్ని చూస్తా. మొట్ట మొదటిది వాస్తవం అధ్యక్షా, కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి రికగ్నిషన్ చేస్తాము, పర్మనెంటుగా. కాని, కొన్ని ప్రాంతాలలో ప్రతి ఐదు సంవత్సరాలకు మళ్లీ రిన్యూవల్ అడుగుతున్నాము. ఈ వ్యత్యాసం ఉన్నది. ఈ వ్యత్యాసాన్ని తొలగించి ఒక uniformity తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందని ఈ సభకు తెలియజేస్తున్నాను. దానికి తోడు, గౌరవ సభ్యులు ఏదైతే అడిగారో అధ్యక్షా, జిల్లా పరిషత్ స్కూళ్లని కానీ, అన్ ఎయిడెడ్ స్కూళ్లకు కానీ పర్మిషన్ల ఇష్యూ విషయములో, బాల సుబ్రమణ్యం గారు ప్రస్తావన తీసుకువచ్చారు. మోహన్ రెడ్డి గారు అప్‌గ్రేడేషన్ ఆఫ్ స్కూల్సు అని చెప్పారు. తరువాత ప్రవేటు సూల్సుకు మీరు ఇష్టానుసారంగా పర్మిషన్లను ఇస్తున్నారని చెప్పారు. జి .ఓ.యం .యస్ .నెంబరు: 1 వున్నది. తరువాత 524 వున్నది. ఈ నింబంధనల ప్రకారమే పర్మిషన్లు ఇస్తున్నాము సార్. ఎక్కడైనా ఒక పర్మిషన్ వుండి, 4,5 బ్రాంచిలు వుంటే ఆ సంబంధిత జిల్లా అధికారి గాని, ఆర్.జె.డి. గాని, వాళ్లకు పవర్సు వున్నాయి. వాళ్లను వెంటనే చర్య తీసుకోమ్మని చెప్పాం . ఒక వేళ మీ దృష్టికి వచ్చినా, మా దృష్టికి తీసుకురండి. ఖచ్చితంగా వాళ్ల పైన చర్యలు తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, మీ ముందు జి.ఓ. పెడుతున్నాను. కావాలంటే జి.ఓ. కాపి మీరు తీసుకోండి.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: ఇకపోతే రామి రెడ్డి గారు కూడా, ఈ జిల్లా పరిషత్ స్కూళ్లకు మీరు పర్మిషన్లు ఇవ్వరూ, ప్రైవేటు స్కూళ్లకు మీరు పర్మనెంటుగా రికగ్నిషన్ ఇస్తారు అనే ప్రస్తావన చేశారు అధ్యక్షా. ఈ వ్యత్యాసం ఏదైతే వుందో, ఆ వ్యత్యాసాన్ని తొలగించి ఒక uniform policy, uniformity అనేది జిల్లా పరిషత్ హై స్కూళ్లకు సంబంధించినంతవరకు ప్రభుత్వం ఆలోచన చేసి ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఇకపోతే, ప్రవేటు స్కూళ్లకు వచ్చే వరకు ఈ population నిబంధన ప్రకారం స్కూళ్లకు పర్మిషన్లు ఇవ్వాలని చెప్పి, బాలసుబ్రమణ్యం గారు తెలియజేసినారు. అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఏ వ్యక్తి అయినా గాని, ఏ సంస్థ అయినా గాని, ముందుకు వచ్చి తను స్కూలును కొన్ని నిబంధనలు, నియమాలు పాటించి స్థాపిస్తానంటే ఖచ్చితంగా మనం encourage చేయాలి. ఎందుకు encourage చేయాలంటే ఇవాళ 100 శాతం లిటరసి మనం సాధించాలంటే అన్ని రకాలుగా కూడా మనం encourage చేయాలి. ఒకవేళ ఎక్కడన్నా ఉల్లంఘన వున్నా, violations వున్నా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: next question, Mohan Reddy garu,

శ్రీ బి.మోహన్ రెడ్డి: జి.ఓ.యం .యస్ .నెం . 1ను amendment చేయాలి, చాలా out dated అయింది . చాలా విషయాలు మారినాయి. యం .ఎల్.సి.లను మీటింగ్ పెట్టించి మార్చాలి అధ్యక్షా.

MR. CHAIRMAN: Mohan Reddy, one day is allotted for Education policy. You are there in the BAC.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: సార్ నేను అడిగింది ఒక్కటే, ప్రభుత్వ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నపుడు,ప్రభుత్వం యొక్క.

మిస్టర్ ఛైర్మన్: You raise this question with details.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: యస్. డిటైల్‌గా అడిగానాను సార్.

మిస్టర్ ఛైర్మన్: అదిగాదండి. You can't ask this here.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: Yes, ప్రభుత్వంలో నిర్ధిష్టమైనటువంటి ఆలోచన లేదు. అందుకోసమే స్పష్టంగా చెప్పుట లేదు. సార్, చాలా మంది మీ MLAలు, మంత్రులందరూ కూడా.

(అంతరాయం)

MR. CHAIRMAN : MR. Paturi Sudhakar Reddy, please take your seat.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: ఛైర్మన్ గారు, ఇందులో నూటికి నూరు మంది యం .ఎల్.ఏ .లు అందరూ వారి గ్రామాల్లో ఎనిమిదవ తరగతి ప్రారంభించడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారు.

MR. CHAIRMAN: I am not allowing you. It is not the time.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : ఎందుకు?

MR. CHAIRMAN : Because, now, the time is 11.50 a.m.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: సమాధానం చెప్పమంటున్నాను. already I have put the question.

MR. CHAIRMAN: I am not allowing you. Still you are talking. Yes, next question. Mr. K.R. Amos.

ఉ. 11.50

**కుటుంబ నియంత్రణ కార్యక్రమం**

ప్రశ్న నెం. 27 (951) :

శ్రీ కె. ఆర్. అమోస్

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2006-07 లో నిర్వహించిన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల సంఖ్య ఎంత? 2008 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యం ఎంత?

ఆ) లక్ష్యాన్ని చేరుకోడానికి పాటించిన విధానాలు, ప్రోత్సాహక పథకాలు ఏమిటి?

ఇ) కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక పథకాన్ని మహిళా స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఆరోగ్యశ్రీ, గృహ నిర్మాణం, పావలా వడ్డీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో అనుసంధానం చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ సంభాని చంద్రశేఖర్) :

అ) 2006-07 సంవత్సరంలో 7,67,593 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను నిర్వహించడమయింది. 2007-08 సంవత్సరంలో 8,00,000 శస్త్ర చికిత్సలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది.

ఆ) లక్ష్యాన్ని చేరుకోడానికి అనుసరించే విధానాలలో కుటుంబ నియంత్రణ సర్వీసు సెంటర్లు, శిబిరాలలో రోజువారీ సర్వీసులను నిర్ణయిస్తున్నాయి. వేతనాలను కోల్పోయినందుకు గాను స్టెరిలైజేషనుకు అంగీకరించిన వారికి చెల్లిస్తున్న కుటుంబ నియంత్రణ నష్టపరిహారం మొత్తానికి సంబంధించిన వివరాలను ఈ దిగువ పేర్కొనడమయింది.

<u>వేసక్టమీ (ప్రభుత్వ సంస్థలలో)</u>

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి / ఎస్‌సి/ఎస్‌టిలకు ... రూ. 1,450/-

దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి ..... రూ. 1,100/-

అవగాహన కల్పించినవారికి ..... రూ. 200/-

<u>ట్యూబెక్టమీ (ప్రభుత్వ సంస్థలలో)</u>

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి / ఎస్‌సి/ఎస్‌టిలకు ... రూ. 8,880/-

దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి ..... రూ.250/-

అవగాహన కల్పించినవారికి ..... రూ. 150/-

<u>అధీకృత ప్రయివేటు ఆసుపత్రులు</u>

వేసక్టమీ ..... రూ. 1,300/-

అవగాహన కల్పించినవారికి ..... రూ. 200/-

ట్యూబెక్టమీ .... రూ. 1,350/-

అవగాహన కల్పించిన వారికి ... రూ. 150/-

ఇ). లేదండీ.

శ్రీ కె.ఆర్. అమోస్ : ఇది చాలా సీరియస్ క్వశ్చన్. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ గాని, ఫ్యామిలీ ప్రోగ్రామ్సు గాని స్టేట్‌లో 7 లక్షలని 8 లక్షలని ఏవో లెక్కలకు పోతే అయ్యే పని కాదు. అసలు విలేజ్ వైజ్ ఆపరేషన్సు ఎన్ని అయ్యాయి? మళ్లీ బర్త్స్ అయ్యాయా? ఆపరేషన్సు అయినాక మళ్లీ ఎవ రికైనా బర్త్స్ అయ్యాయా అనేది చెకప్ చేసుకుంటే, నిజాలు తేలతాయి. ఏవో లెక్కలు చూపించి శాటి స్ఫై చేసుకోవడం బాగా లేదు. విలేజ్‌వైజ్ ఆపరేషన్సు రిజిస్టర్సు పెట్టుకుంటే బర్త్ రేటుతో కోరిలేట్ చేసుకోడానికి వీలుంటుంది. రెండవది, నేను అడిగింది, ఆపరేషన్సు చేసుకున్న వారికి ఇన్‌సెంటివ్స్ అన్నారు. లక్షలాది మందికి హౌసింగ్ స్కీము ఇస్తున్నాము. అట్లాగే పావలా వడ్డీ అన్నాము, వెల్ఫేర్ స్కీమ్సు చాలా చేస్తున్నాము. ఈ వెల్ఫేర్ స్కీమ్సు అన్నింటికీ ఫ్యామిలీ ప్లానింగ్‌తో టైఅప్ చేసుకోవాలి. ఒక కోటీ 60 లక్షల రేషన్ కార్డులు ఇచ్చి, రూ.2 లకు బియ్యం ఇస్తూ వుంటే నెంబర్ పెరుగుతూ వుంది. ఈ నెంబర్‌ను ఏ విధంగా కంట్రోల్ చేయాలనేది పట్టించుకోకపోతే రాష్ట్రంలో గందరగోళం పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. ఏవైతే ఇన్సెంటివ్స్ ఉన్నాయో, వెల్ఫేర్ మెజర్స్ హౌసింగ్‌కి గాని, వేరే ప్రోగ్రామ్సు గానీ అన్నీ ఫ్యామిలీప్లానింగ్‌తో టైఅప్ చేస్తే సరైన రిజల్టు వస్తుంది. ఈ క్యాంపైన్ కూడా ఏదో మెకానికల్‌గా చేస్తే రాదు. ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సు ఇద్దరు పిల్లలు ఉన్నవాళ్లు లోకల్‌బాడీస్‌లో ఎక్కువ ఉంటే ఎలిజి బుల్ కాదన్నారు. వీరందరినీ ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా ఫ్యామిలీ వెల్‌ఫేర్‌కు కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని అనేక ఇన్సెంటివ్స్ ఇస్తున్న మాట వాస్తవమా? ఇస్తూ వుంటే ఎంత మేరకు ఇస్తున్నారు? అదే విధంగా, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్సు ఈ బడ్జెట్ సంవత్సరంలో మార్చి నెలాఖ రుకు ఎంత శాతం సద్వినియోగపరుస్తున్నాము? వంద రూపాయల్లో ఎంత శాతం వినియోగిస్తున్నామో మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఎంత శాతం మేరకు ఈ మార్చి నెలాఖరుకు వినియోగించు కుంటున్నాము? అలాగే, ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అనే ఒక కాన్సెప్ట్ మిషన్ ఏర్పాటు చేసిన మాట వాస్తవమా? అయితే ఈ రాష్ట్రంలో "ఆశా" కార్యకర్తలకు ఎంత మందికి ఈ ఫ్యామిలీ వెల్ఫేర్ కింద ట్రైనింగ్ ఇస్తున్నాము? ఇస్తే ఆ విధి విధానాలేమిటో చెప్పాల్సిన అవసరం ఉంది.

శ్రీ రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్సులో పురుషులు చేయించుకునే వేసక్టమీ ఆపరేషన్సు చాలా తక్కువ ఉంటున్నాయి. మహిళలే ఎక్కువ చేయించుకునే పరిస్థితి ఉంది. పురుషులు చాలా తక్కువ. పురుషుల అపరేషన్సు సంఖ్య పెంచడానికి వేసక్టమీ ఆపరే షన్సు పెంచడానికి సంబంధించి నిర్దుష్టమైన పథకం ఏదైనా ఉందా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్ : గౌరవ సభ్యులు అడిగినట్లు, "ఆశా" వర్కర్సుకు 70,700 మందికి ఎన్ఆర్‌హెచ్ఎఫ్ కింద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వాళ్లు మోటివేటర్సుగా కుటుంబ నియంత్రణా కార్యక్రమంలో ప్రమోట్ చేస్తున్నందుకు రూ.200 ఆనరోరియం ఇస్తు న్నాము. అదే విధంగా 2006-07 సంవత్సరంలో మన బడ్జెట్ రూ. 40 కోట్ల 30 లక్షలు. ఈ సంవత్సరం రూ. 48.30 కోట్లు ఇప్ప టికే కేటాయించాము. దీని మీద కంట్రోల్ ఏమీ లేదు. ఎంతమంది ఆపరేషన్సు చేయించుకోడానికి ముందుకు వచ్చినా అందరికీ చేసే కార్యక్రమం ఉంది. ఈ ఆపరేషన్సు హెరాస్‌మెంటుతో కాకుండా అవగాహనతో చేసే కార్యక్రమం కనుక ఇప్పటికే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ ముందు ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను. దాదాపు 95 శాతం 2006-07 లో 8 లక్షలకు గాను, అక్టో

బరులో 5.5 లక్షలు పూర్తి చేయడం జరిగింది. ఇండియాలోనే ఇది నెంబర్ వన్ ఉంది. ఇండియాలో ఫెర్టిలిటీ రేటు యావరేజ్ 2012కి 2.1 అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఏవరేజ్ 1.8 ఉంది. 2007 నాటికి 1.5 ఉంది. 2012 నాటికి లక్ష్యానికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది.

## INCREASE IN CEMENT PRICES

Question no. 28 (1221)

Sri Mallu Laxmi Narayana ,
Sri Dadi VeeraBhadra Rao,
Sri Chennadi Sudhakar Rao,
Sri Pogaku Yadagiri,
Sri Venkata Siva Reddy, Mundla,
Smt. Masala Padmaja,
Sri.Anumula Revanth Reddy,

Will the Minister for major Industries be pleased to state :

a) Whether it is a fact that the prices of cement have increased abnormally in the state.

b) Whether it is in the knowledge of Government that the Government of Tamilnadu has imported cement from other countries and the cement factories offer to supply 20 lakh lbags of lcement per month @ Rs.200/- each and

c) If so, the action taken in the matter to control the cement prices.

Minister for Major Industries, Commerce and Export Promotion
(Smt.(Dr) J.Geetha Reddy)

a) Cement prices have gone up from about Rs.210/- per bag to Rs. 220/- per bag in the last one year.

b) Yes. Sir.

c) Cement is not a controlled item under the Essential Commodities item under the Essential Commodities Act. Hence the prices are determined by the market. However, Government has taken the initiative and arranged cement at a concessional rate of Rs.145/- per bag to Rs.160/- per bag for Indiramma Housing Programme.

మ. 12.00

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : ఈ రోజు నిత్యావసర వస్తువులకు ఎంత ప్రాధాన్యం ఉందో సిమెంటు అన్ని రంగాల్లో, నిర్మాణ కార్యక్రమాల్లో, ప్రాజెక్టుల్లో అత్యంత ప్రాముఖ్యత వహించింది. గత ఒకటిన్నర సంవత్సర కాలంగా సిమెంట్ ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం ఒక ఆలోచన చేసి, సిమెంటుని నిత్యవసర వస్తువుల జాబితాలో చేర్చి, ధరలు తగ్గించి పేద ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ధరలను తగ్గించే ఏర్పాటు చేస్తారా? దేశానికి కావాల్సిన సిమెంట్ అవసరాలకు సంబంధించిన సిమెంటు మన రాష్ట్రం నుండే ఉత్పత్తి అవుతోంది. సిమెంట్ యాజమాన్యాలతో ఈ ప్రభుత్వం చర్చలు జరిపిందా. జరిపితే వాటి ఫలితాలు ఏమిటి?

శ్రీ దాడి వీరభద్రరావు : 1989వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం దీన్ని డీ కంట్రోల్ చేయడం జరిగింది. ఇక్కడ ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలన్నీ ఏకమైపోయి రేట్లను విపరీతంగా పెంచడం జరిగింది. ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. చర్చలు జరిపినా వారు లెక్క చేయడం లేదు. తమిళనాడులో కూడా ఇదే పరిస్థితి వస్తే వారు ఎమ్.ఎమ్.టి.సి. ద్వారా లక్ష టన్నుల సిమెంటుని విదేశాల నుండి తెప్పించుకున్నారు. మరొక 20 లక్షల సిమెంట్ విదేశాల నుండి తెప్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మన రాష్ట్రానికి కావాల్సిన సిమెంట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్లోబల్ టెండర్లను పిలుస్తారా? విదేశాల్లో రేట్లు తక్కువగా ఉన్నాయని తమిళనాడు ప్రభుత్వం తెలియజేస్తోంది. కాబట్టి, దీని నిమిత్తం తగిన చర్యలు తీసుకొని మీరు ఏ రకమైన చర్యలు తీసుకొంటారు? విదేశాల నుండి తెప్పించడానికి చర్యలు తీసుకొంటారా? ప్రజలకు పనికి వచ్చే విధంగా, సిమెంటు తక్కువ ధరలకు సప్లై చేయించే విధంగా మీరు చర్యలు తీసుకొంటే, సిమెంటు యాజమాన్యాలు కుమ్మక్కయ్యే పరిస్థితి తగ్గుతుంది. మంత్రి గారు ఎటువంటి చర్యలు తీసుకొంటారో చెప్పాలి.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి చేసే వారికి విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ఉంది. అలాగే ప్రభుత్వం 'సిమెంట్ రెగ్యులేటరీ అథారిటీ'ని పెట్టి రేట్లను కంట్రోల్ చేయకపోతే, మధ్యతరగతి వారికి సొంత ఇల్లు అనేది కలగా ఉండిపోతుంది. సిమెంట్ పరిశ్రమలకు మైనింగ్ లీజ్‌ని ప్రభుత్వం ఇస్తోంది. సిమెంట్ కంపెనీలకు కండీషన్ పెట్టి, ప్రభుత్వ ఆధీనంలో తెచ్చుకొంటే మధ్య తర గతి వారు ఇళ్లు కట్టుకొనే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి పెట్టాలి. మూడు సంవత్స రాల్లో మూడింతల సిమెంట్ రేటు పెరిగింది. ఇప్పుడు రూ. 240 లుగా ఉంది. ప్రభుత్వం దీని విష యమై స్పందించి సిమెంట్ రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటుచేసి ధరలను కంట్రోల్ చేయాలి. మైనింగ్ లీజు ఇచ్చేప్పుడే కండీషన్ పెడితే వీరు సరిగ్గా ఉంటారని తెలియజేస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, సిమెంటు సమస్యపైన అందరూ ఒకే విధంగా మాట్లాడుతు న్నారు. వారితో నేనూ ఏకీభవిస్తున్నాను. ధరలు పెరిగిన మాట వాస్తవం. చక్కెర, కిరోసిన్, ఎల్.పి.జి. గ్యాస్ లాగా ఎస్సెన్షియల్ కమాడిటీ కాదు సెమెంటు కంట్రోల్డ్ కమాడిటి. It is mainly in the Private sector. ప్రైవేటు సెక్టర్‌లో సప్లై అండ్ డిమాండ్ మీద Market forces will determine the price. సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో ముఖ్యమంత్రి గారు చర్చించారు. ఇందిరమ్మ కార్య క్రమం క్రింద పది శాతం తగ్గించి, రూ.145 నుండి రూ.160 కి వారు ఇస్తున్నారు. దానిని అప్రీషియేట్ చేయాలి. హౌసింగ్ మంత్రి గారు ఉండి ఉంటే ఆయన డీటేల్డ్‌గా చెప్పేవారు. సిమెంట్ ఇండస్ట్రీని

ప్రభుత్వం పెద్దఎత్తున ఎంకరేజ్ చేస్తున్నది. సప్లై పెరిగితే రేట్లు తగ్గుతాయి. ఈ రోజు దేశంలోనే అత్యధికంగా సిమెంట్ మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతోంది. 23 మేజర్ ఇండస్ట్రీలు ఉన్నాయి. 11 మినీ సిమెంట్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇంకా 14 కొత్త సిమెంట్ పరిశ్రమలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలోనే సిమెంటు ధర తక్కువగా ఉంది. కొందరు సభ్యులు మాట్లాడుతూ, సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడాలని అంటున్నారు. ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూనే ఉన్నారు. తమిళనాడులో సిమెంట్ ధరలు మన రాష్ట్రంలో కంటే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి వారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారితో పర్మిషన్ తీసుకొని, 20 lakh tones import చేసుకోడానికి పర్మిషన్ తీసుకొని One lakh tones per month ఇంపోర్టు చేసుకొనే లాగా పర్మిషన్ తీసుకొన్నారు. ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గార్కి లేఖ కూడా వ్రాశారు. రేవంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ, సిమెంట్ రెగ్యులేటరీ అథారిటీ పెట్టాలని అన్నారు. ఇప్పుడు ఈ విషయమై చెప్పలేను. I have to go to the Chief Minister ఈ విషయాన్ని పరిశీలించమని నేను చెప్పగలను. Whatever suggestions దాని విషయమై పరిశీలించడం జరుగుతుంది. I totally agree కానీ మన దగ్గర తక్కువ రేటే ఉంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : మైనింగ్ లీజ్ సీజ్ చేస్తే ఈ ఇబ్బంది రాదు.

డా. జె. గీతారెడ్డి : మైనింగ్ మంత్రి గారు ఇక్కడ ఉన్నారు. మీ సూచనను వింటున్నారు. ఇందిరమ్మ హౌసింగ్ పేదలకు సంబంధించింది. ఇల్లు లేని పేదలు ఎవరూ ఉండరాదని మన ముఖ్య మంత్రి గారు మంచి కార్యక్రమాన్ని తీసుకొన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఈ ప్రోగ్రాం జరుపుతున్నారు. దాని గురించి ఎంత రేటు తగ్గించారో, దాని విషయంలో మీరు అప్రీషియేట్ చేయాలి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం లాంటి చోట రూ.160లకు ఇప్పిస్తున్నాము. ఈస్ట్ గోదావరి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో రూ. 145లు అని చెప్పి ఇస్తున్నాము.

శ్రీ సిహెచ్. సీతారాములు : సిమెంట్ రేట్ల తగింపు గురించి చెప్పండి.

డా. జె. గీతారెడ్డి : హౌసింగ్ ప్రోగ్రామ్ ఎంత ముఖ్యమైందో మీకు తెలియదా. పేద వారికి చాలా అవసరమైన కార్యక్రమం ఇది. పార్టీలకు అతీతంగా మీరంతా దానికి ఒప్పుకోవాల్సి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.

డా. జె. గీతారెడ్డి : ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రాం హౌసింగ్ కాదా. Housing is very important. Cement is being used in Housing.

మ. 12.10

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, నేను మంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. సిమెంటు పరిశ్రమల రేట్లు పెరిగాయని ఆందోళన జరుగుతున్నది. సభ్యులు ఇందిరమ్మ ప్రోగ్రాం గురించి పదేపదే మెన్షన్ చేస్తున్నారు. రెండు మూడు సార్లు...they are telling. మీరు ఏదో అడుగుతున్నారు. అంటే అప్రిషియేట్ చేస్తే సిమెంటు ధరలు ఇంకా పెరిగినా ఫర్వాలేదనా. సిమెంటు ప్రొడక్షన్ ఆంధ్ర దేశంలో బాగా పెంచారు. అయినా మనకు తక్కువ రేటుకు ఏమీ రావడం లేదు కదా?

డిమాండు అండ్ సప్లై. మూడు రెట్లు పెరిగింది. ప్రాపర్ కన్సర్న్ ఎవరికుంది? Now, we are living in seller's market. అందుకని ఈ ఇంక్రీజింగ్ డిమాండు గానీ, ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకుని ఈ ప్రైసెస్‌ని కంట్రోలు చేయడానికి Government has to bring it under Essential Commodities Act. ఇలాగే జరుగుతూ ఉంటే అది సరైన పద్ధతి కాదు. దానిని కంట్రోలు చేయడానకి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? లేదా తమిళనాడు ప్రభుత్వం లాగా ఏదైనా ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నారా?

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మీతో మాట్లాడారు. ఇందిరమ్మ ప్రోగ్రాంలో మేము సక్సీడ్ అయ్యాం . తక్కినవి కూడా హౌస్ సజెషన్ కాబట్టి మళ్లీ పిలిచి మాట్లాడుకుని, చెయ్యమని మీ తరఫున ముఖ్యమంత్రి గారికి తప్పకుండా పాస్ ఆన్ చేస్తాను. నేను చెప్పడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా ఎలాగైతే తమిళనాడు ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తెచ్చుకున్నారో ఆ విధంగా మన ముఖ్యమంత్రి గారు కూడా ప్రధాన మంత్రి కి రాయడం జరిగింది ఈ విషయంపై. So, Government has already taken one step in this direction. మీకంటే ఎక్కువ ఇంట్రెస్టు గవర్నమెంటుకు ఉంటుంది. ఎందుకంటే బాధ్యత గవర్నమెంటుది కాబట్టి. తప్పనిసరిగా మీ అందరి సజెషన్సు తీసుకుని, the Government will try to do whatever is possible.

శ్రీ సిహెచ్. సీతారాములు: తక్కువ ధరకు ఇచ్చి బైట ఎక్కువ ధరకు అమ్ముకోవడం అనే ఆలోచన మీకు ఉంది అనే అనమానం వస్తున్నది. అక్కడ వెస్ట్ బెంగాల్‌లో గవర్నమెంటు అడిగింది. ఇక్కడ మేము అడుగుతున్నాము.

( అంతరాయం)

డా. జె. గీతారెడ్డి : మీరు బేస్‌లెస్ ఎలిగేషన్సు చేయవద్దు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి. The allegations will not go on record.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, అలాంటి ఎలిగేషన్సు చేయడం మంచిది కాదు. సార్ అలా అనడం చాలా పొరపాటండీ. I do not accept . దీనిని ఎక్స్‌పంజ్ చేయించాలి. కుమ్మక్కైపోయి ఇక్కడ ఇందిరమ్మకు తగ్గించి బయట ఎక్కువ ధరకు పెట్టుకోమన్నారని చెప్పడం ఆయన చాలా పొరపాటండీ వారు సీనియర్ మంత్రి అలా మాట్లాడటం .

(అంతరాయం )

**ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి**

ప్రశ్న 29 (826)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖా మాత్యులు దయ చేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో విదేశీ, స్వదేశీ సంస్థలు ప్రారంభించిన శాఖల వివరాలేమిటి?

ఇ) గత కాలంతో పోల్చుకుంటే ఐటి ఎగుమతులు పెరిగాయా లేక తగ్గాయా?

ఈ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖ( శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి) :

అ)అవునండీ.

ఆ) 31.03.2007 నాటికి రాష్ట్రంలో సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్కు ఆఫ్ ఇండియాతో సుమారు 1408

ఐటి కంపెనీలు రిజిస్టరు అయ్యాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మైక్రో సాఫ్ట్ ఒరాకిల్, మోటరోల, జిఇ.,

హెచ్‌సిఎల్, విప్రో, ఇన్ఫోసిస్, పోలారిస్, క్వాల్ కమ్. సైప్రెస్ సెమికండక్టర్స్, డిడిపి విల్కో,గూగుల్,

కాన్బె, ఇదన్ఫోటిక్, సత్యం, కాగ్నిజెంట్,ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అసెంటర్, సినాప్సిస్, టిసిఎస్, నోకియా

వంటి ( అనేక బహుళ జాతి కంపెనీలు, స్వదేశీ కంపపెనీలు) ఐటి కంపెనీలకు పుట్టినిల్లు.

ఇ) జాతీయ సగటుతో పోల్చుకుంటె, ఐటి ఎగుమతులు గత మూడు సంవత్సరాలలో నిరంతరంగా

పెరుగుతూ, అధిక పెరుగుదల రేట్లను నమోదు చేసుకున్నాయి.

ఈ) అనూహ్యమైన అధిక పెరుగుదలకు కారణాలు.

1) అనుకూల పెట్టుబడులను ప్రోత్సహించే ప్రభుత్వ కార్యక్రమాలు
2) ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను సృష్టించడం ద్వారా అంటే ఆఫీసు స్పేస్, రోడ్లు, ట్రాఫిక్, భద్రత ఏర్పాట్ల రూపంలో సానుకూలమైన సమాచార సాంకేతిక పరిశ్రమల వాతావరణాన్నికల్పించడం
3) ప్రభుత్వ పాలసీ కింద ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పించడం

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు, మహిళలకు, పేద వర్గాల వారికి ఎన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ఉన్నారో దానితో బాటు సమానంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి పరచడానికి గాను ఐటి పాలసీని ఒక దానిని ఈ రాష్ట్రంలో తీసుకు వచ్చిన విషయం, ఈ రోజు దేశం మొత్తెం మీద అందరిచే ప్రశంసించబడటం అన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఏవైతే ఉన్నాయో , అవి 2003-04 సంవత్సరం నాటికి మొత్తం సాంకేతిక ఫథంలో 8.62 శాతం ఉన్న ఎగుమతులు ఈ రోజు 14 శాతానికి పెరిగిన వాస్తవాన్ని, ఈ రోజు ఐటి రంగాన్ని ఇష్టపడుతున్న ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. దానితోబాటు మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే , ఇదివరకు కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని వరకు మాత్రమే పరిమితమైనటువంటి ఐటి రంగం, ఈ రోజు

రాజశేఖర రెడ్డి గారు తీసుకున్నటువంటి చొరవ వల్ల రెండవ తరగతికి చెందిన పట్టణాలలో కూడా విస్తరించాయి. దానివల్ల ఇది రూరల్ ఏరియాలలో కూడా ఎవరైతే విద్యార్థులు ఐటి నేర్చుకోవాలి అనుకుంటున్నారో, వారందరికి కూడా అభినివేశం కల్పించడానికి వీలు కలుగుతోంది. కాబట్టి ఈ రాష్ట్రంలో దీని గురించి ఇంకా ఏమైనా ప్రత్యేకమైన కార్యక్రమాలున్నాయా, మరింతగా రాష్ట్రంలో అన్ని మూలలకూ తీసుకువెళలతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి : సార్, ఛైర్మన్ గారూ గౌరవ సభ్యులను నేను అభినందిస్తున్నాను. వారు ప్రభుత్వ కార్యక్రమాలను ఐటి రంగంలో అది చేరుకున్న స్థాయిని తెలిపారు. సార్. 1997 నుంచి 2004 సంవత్సరం వరకూ యూనిట్స్ 909 ఉంటే, ఎక్సపోర్ట్స్ రూ. 5 వేల 25 కోట్లు మాత్రమే మనం చేయగలిగాము. ఎంప్లాయిమెంటు 85 వేల 965 వేలు మాత్రమే. ఇన్వెస్ట్‌మెంట్స్ 3 వేల 533 కోట్ల రూపాయలు. రాష్ట్ర ప్రభుత్వం రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వ్యవసాయ రంగానికి ఎంత ప్రాముఖ్యం ఇస్తున్నామో అంతకన్నా ఎక్కువ ఈ ఐటి రంగానికి ఇస్తున్నాము. మన రాష్ట్రంలో ఇప్పుడు 1408 యూనిట్సు వచ్చాయి. అలాగే ఎగుమతులు రూ. 18052 కోట్లు చేయగలిగాము. లక్షా 15 వందల 5 మందికి ఎంప్లాయ్‌మెంటు ఇవ్వడం జరిగింది. ఇది డైరెక్టు ఎంప్లాయ్‌మెంట్ అండీ. ఇండైరెక్ట్‌గా ఒక సాఫ్ట్‌వేర్ ఎంప్లాయీ వెనుక ఇంకా నలుగురికి ఎంప్లాయ్‌మెంట్ కల్పించబడుతోంది. ఈ ప్రభుత్వం వచ్చిన 3 సంవత్సరాల కాలంలో దాదాపు 5 లక్షల మందికి ఈ ఐటి రంగంలో ఎంప్లాయ్‌మెంట్ కల్పించడం జరిగింది. దానితో బాటు ఇంకా ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నాము. సమయం లేదు. సమయం ఉంటే వివరంగా చెప్పేవాడిని. అయినా కూడా ఈ రోజు రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన కంపెనీలతో బాటు మన జాతీయ కంపెనీలు రూ. 620 కంపెనీలు ఉన్నాయి. 5 కంపెనీలు రూ. 100 కోట్లకన్నా ఎక్కువ ఎగుమతులు చేస్తున్నాయి. 3 కంపెనీలు 500 నుంచి వేయి కోట్ల వరకూ ఎగుమతులు చేయగలుగుతున్నాయి. 24 కంపెనీలు రూ. 100 కోట్ల నుంచి 500 కోట్ల వరకూ ఎగుమతులు చేస్తున్నాయి. 387 కంపెనీలు రూ. ఒక కోటి నుంచి 100 కోట్ల వరకూ ఎగుమతి చేస్తున్నాయి. ఐటి రంగంలో గణనీయమైన స్థానంలో మన రాష్ట్రం ఉన్నందుకు నేను గౌరవ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మ.12.20

శ్రీ చుక్కా. రామయ్య:- అయిదు లక్షల మంది ఉద్యోగం చేస్తున్న రాష్ట్రమే కానీ ప్రతి సంవత్సరం కూడా పది శాతం పీపుల్ వీళ్ల స్టేట్‌మెంట్ కూడా ఇస్తున్నారన్న విషయం నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకొకటి ఒక్కొక్క పిల్లవానికి 2 లక్షల 50 వేలు ఇస్తున్నట్లు ఖాతాలో రాస్తున్నారు, ఇస్తున్నవి మాత్రం 20 వేలు మాత్రమేనని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మూడు సంవత్సరాల పాత రికార్డ్ ట్రాక్ చూపించవలసిందిగా సంతకం తీసుకుంటున్నారు, తీసుకొని కొత్త ఉద్యోగాలకు పోతుంటే అసలు బార్‌గెయినింగ్ కెపాసిటీ కూడా ఉండటం లేదు. ఈ దోషాలను నివారించడానికి ఇక్కడ ఉద్యోగులను కాపాడటానికి ఏమైన చేయదలచుకున్నరా అని నేను అడగదలుచుకున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి :- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న కొంత ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చేస్తున్నారు, కొంత రీట్రైన్ చేస్తున్నారు అని చెప్పారు ఇది అవాస్తవం . ఒక కంపెనీ వారు తీసివేసిన తర్వాత మరో కంపెనీకి అవకాశం ఉండదు . వారికి మరి అవకాశం లేనప్పుడు కొంత రీట్రైన్ చేస్తుంటారు వారు క్వాలిటీని బట్టి దానికి తప్ప రీట్రైన్ చేసిన వారికి వేరే కంపెనీస్‌లో కూడా మళ్లీ ఉద్యోగ అవకాశం ఉంటుంది.

శ్రీ చుక్కా రామయ్య:- నేను అడుగుతున్నది పాత ట్రాక్ రికార్డు చూపించవలసింది అని ఒక సంతకం తీసుకుంటున్నారు, ఆ ట్రాక్ రికార్డు చూపించి వాళ్ల ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారు అని కూడా మీకు మనవి చేయదలిచాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- నా దృష్టికి రాలేదు, ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ కంపెనీస్ పైన చర్య తీసుకుంటాను . అదే కాకుండా ఇది వరకు ప్రభుత్వం గతంలో హైదరాబాదుకే పరిమితం ఉండేది, ఈరోజు వేరే సిటీస్‌కి కూడా తీసుకెల్తున్నాము వైజాగ్, విజయవాడ, కాకినాడ, తిరుపతి, కడప మరియు వరంగల్. అక్కడ కూడా చాలా సమస్యలు వచ్చినాయి, అక్కడ కూడా ఐటిని అక్కడే కాకుండా మిగిలిన సిటీస్‌కి, అన్ని జిల్లాలకు, ప్రత్యేకంగా వెనుకబడిన జిల్లాలకు కూడా తీసుకుపోతున్నాము అదే విధంగా జవహర్‌లాల్‌నెహ్రూ సెంటెర్స్ ద్వారా ఇప్పటి వరకే మేము చాలా కేంద్రాలు ప్రారంభించాం . ఇప్పుడు ఐటిలో హయ్యర్ ఎడ్యుకేషన్ రెండు శాఖల ద్వారా తీసుకుంటున్నాము. ఐటి ద్వారా ఈ రోజు జి.కె సెంటర్స్ గతంలో 20 వేల మందికి ఉండేది, దానిని ఉప్పుడు లక్ష మందికి ట్రెనింగ్ యిచ్చే ప్రోగ్రాం పెట్టుకున్నాం. గతంలో 69 సెంటర్స్ తీసుకున్నాం, ఇప్పుడు 266 సెంటర్స్ తీసుకుంటున్నాము, 265 సెంటర్స్‌లో 95 వేల మంది విద్యార్థులు ట్రెనింగ్‌లో ఉన్నారు.. ఇంతే కాకుండా స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రాం తీసుకోవడం జరుగుతుంది దీనిలో యస్.సి, యస్.టి.బిసి. మైనారిటీలకు కూడా ప్రభుత్వమే వారికి సహాయం చేసి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఒక్కొక్క విద్యార్థిపై 40 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఇది ఆరు నెలల ట్రైనింగ్ కోర్సు ఉంటుంది. మంచి కంపెనీస్‌లో అవకాశం వచ్చేందుకు కాలేజ్ నుంచి ఫ్రెష్‌గా వచ్చిన గ్రాడ్యుయేట్స్‌కి ట్రైనింగ్ ఇస్తున్నాము . కాలేజీలో చదివేటప్పుడే స్పెషల్ ట్రైనింగ్ ఇస్తున్నాము, దాదాపు లక్ష మందికి ట్రైనింగ్ ఇస్తున్నాము.

Q. NO. 30 (1189).

MR. CHAIRMAN : Q.NO. 30 Postponed at the request of the member.

Now tea break for ten minutes.

(Then the House was adjourned at 12.25 p.m. for tea break for ten minutes)

మ. 12.50

(సభ టీ విరామానంతరం ఉదయం 1 2.50 గంటలకు తిరిగి సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).

* * *

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, . . .

MR. CHAIRMAN: No, Veerabhadra Rao garu, Yesterday, I got a letter from you asking for postponement of the last question. You gave the letter yesterday.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, one submission. ఇక్కడ, టి.ఆర్.యస్. సభ్యులు సస్పెండ్ అయ్యారు సార్. శాసన సభలో కూడా, suspension ని రివోక్ చేశారు సార్.

Mr. Chairman: Veerabhadra Rao garu, you ask the question.

శ్రీ దాడి వీరభద్రరావు: ఇక్కడ కూడా ఆ సస్పెన్షన్‌ను రివోక్ చేస్తే వాళ్లు కూడా participate చేయడానికి అవకాశం వుంటుంది. ఎందుకంటే గవర్నరు తాలూకా అడ్రస్ మీద జరిగేటటువంటి discussion కాబట్టి. సభ్యులకు, permission ఇచ్చి participate చేయడానికి సస్పెన్షన్‌ను రివోక్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

<u>గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ</u>

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పేటటువంటి కార్యక్రమంలో....

మిస్టర్ ఛైర్మన్: విక్రమార్క గారు ఇంకా మాట్లాడాల్సిన సభ్యులు చాలా మంది వున్నారు కాబట్టి తక్కువ సమయం తీసుకోవాలి. You come back again next day.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నేను తక్కువ సమయం తీసుకుంటాను. ఇంకా మొదలే పెట్టలేదు. అధ్యక్షా, నిన్న మాట్లాడుతూ, రాష్ట్రం ప్రస్తుతం ఏవిధంగా అభివృద్ధి సాధించింది,రాష్ట్ర వార్షిక వృద్ధి రేటులో దేశ వార్షిక వృద్ధి రేటు కంటే కూడా ఒక శాతం ఎక్కువగా ఏ విధంగా సాధించిందనేటటువంటి విషయం మాట్లాడుకుంటూ, అలాగే గత ప్రభుత్వ హాయాంలో ఈ వార్షిక వృద్ధి రేటు ఏ విధంగా జాతీయ వార్షిక వృద్ధి రేటు కంటే తక్కువగా వుండి, ఎన్ని కష్ట నష్టాలు పడ్డది, ఎన్ని బాధలు పడ్డది కూడా చెప్పుకుంటూ, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాలు, ఈ రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెరగడానికి గల కారణాలు ఒకసారి మనం ఆలోచన చేసినట్లయితే, ఈ దేశంలో వున్నటువంటి, ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రజలలో, అన్ని వర్గాల వారిని కూడా సంపద సృష్టించేటటువంటి పరిస్థితుల్లో వాళ్లందరిని భాగస్వామ్యులను చేయడం వలన ఈ రోజు ఈ వార్షిక వృద్ధిరేటును సాధించడానికి వీలైందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా, వ్యవసాయ రంగం గురించి మాట్లాడాలంటే, ఈ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా, ఈ వ్యవసాయ రంగం మీద ఆధారపడివున్నారు. ప్రత్యక్షంగా రైతులు, పరోక్షంగా రైతు కూలీలు, మరీ పరోక్షంగా ఈ వ్యవసాయం ద్వారా పండిన పంటల ద్వారా పరిశ్రమలు పెట్టినటువంటి పారిశ్రామికవేత్తలు, ఆ పారిశ్రామిక వేత్తలు ఉత్పత్తి చేసినటువంటి ఉత్పత్తుల ద్వారా వ్యాపారం చేసేటటువంటి వ్యాపారస్థులు. స్థూలంగా ఆంధ్ర రాష్ట్ర జనాభాలో వున్నటువంటి అత్యధిక ప్రజానీకం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇటువంటి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం వలన, నిర్లక్ష్యం చేయడం వలన గతంలో ఈ రాష్ట్ర ప్రజానీకం

ఎంత ఇబ్బందులు పడ్డది మనం ప్రత్యక్షంగా చూశాం . ఇటువంటి వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే తప్ప ఈ రంగం మీద ఆధారపడివున్నటువంటి ప్రజానీకం యావత్తు అభివృద్ధి చెందరు. ఈ రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందాలనే మంచి ఆలోచనతో, ఈ రాష్ట్రానికి, కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో, కాంగ్రెసు ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నటువంటి రాజశేఖరరెడ్డి గారు ఆలోచన చేసి ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలన్నటువంటి లక్ష్యంతో కొన్ని ప్రక్షాళనా కార్యక్రమాలు వ్యవసాయ రంగానికి చేపట్టారు. ఆ ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ఈ రోజు వ్యవసాయ రంగం ద్వారా ఇంత వృద్ధిరేటును మనం సాధించగలిగాం. ఈ ప్రక్షాళన కార్యక్రమాన్ని ఒకసారి చూసినట్లయితే ఈ బీడు పోయినటువంటి భూములకి నీరు కల్పించేటటువంటిది ఒకటి విధానమైతే, రెండవది ఈ వ్యవసాయ రంగం మీద ఆధారపడివున్నటువంటి రైతాంగానికి సరైన సమయంలో credit facility కల్పించడం మరొకటి. అదే విధంగా ఈ వ్యవసాయ రంగం మీద అనేక సంవత్సరాలుగా ఆధారపడి జీవిస్తున్నటువంటి రైతాంగం తీసుకున్నటువంటి అప్పుల భారం పెరిగిపోయింది. బ్యాంకుల దగ్గర నుంచి తీసుకున్నటువంటి అప్పుల భారమే కాకుండా వడ్డీ వ్యాపారస్తుల దగ్గర కూడా తీసుకున్నటువంటి అప్పులు కూడా తిరిగి కట్టలేక ఈ వడ్డీలు విపరీతంగా పెరిగిపోయి, ఆ వడ్డీలు కట్టలేనటువంటి పరిస్థితుల్లో వారు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితిని కూడా వారు దృష్టిలో పెట్టుకుని, ఈ వడ్డీలను మాఫీ చేసేటటువంటి కార్యక్రమానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం వలన కొంత మేలు జరిగింది. అదే విధంగా, ఈ రైతులు ఎక్కడైతే విత్తనాలు కొనుక్కుంటున్నారో ఈ రైతులకు విత్తనాలు సప్లయ్ చేసేటటువంటి బహుళ జాతి సంస్థలు సప్లయ్ చేసేటటువంటి విత్తనాలు ఇబ్బడి, ముబ్బడిగా రేట్లు పెంచి, దాదాపు రూ . 1600/-, 1700/- లకి అమ్ముతూవుంటే ఈ బహుళ జాతి సంస్థల మెడల వంచి రూ . 750/-, 850/- లకే విత్తనాలు పంపిణి చేసే కార్యక్రమం చేపట్టడం వలన కూడా, ఈ రైతులకు, వ్యవసాయరంగానికి ఉపయోగపడిందనేటటువంటి విషయాన్ని నేను మీకు గుర్తుచేస్తున్నాను. అలాగే ఈ వ్యవసాయరంగంలో నిపుణులుగా వున్నటువంటి రైతుల్ని, ఆదర్శరైతులుగా ఎంపికచేసి దాదాపు ఈ రైతులందరూ కూడా ఒకళ్లకు ఒకళ్లు చర్చించుకుని వారి దగ్గర వున్నటువంటి నైపుణ్యాన్ని మిగితా రైతులకు కూడా పంచే కార్యక్రమాన్ని చేపట్టడం వలన కూడా ఈ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందటంలో ప్రముఖపాత్ర వహించిందని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో దాదాపు ఇరవై అయిదు వేల మందిని ఆదర్శరైతులుగా ఎంపికచేసి, ఆ ఆదర్శరైతుల ద్వారా వ్యవసాయ రంగం మీద వున్నటువంటి నైపుణ్యాన్ని మిగితా రైతులకు చెప్పేటటువంటి కార్యక్రమాన్ని ఈ రాష్ట్రం చేపట్టింది. పోతే, ఈ credit ratio ఏదైతే వుందో, గ్రామీణ ప్రాంతాల్లో వున్నటువంటి గ్రామీణ బ్యాంకుల ద్వారా కూడా, credit deposit ratio ని తీసుకుని, ఈ గ్రామీణ బ్యాంకుల్ని పూర్తిగా వారికి అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి timely credit రైతులకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి, ఈ రైతాంగానికి కూడా మనో ధైర్యాన్ని కల్పించింది. అదే విధంగా ఇవన్నీ ఒక ఎత్తైయితే, ఈ బీడు పడినటువంటి భూముల్ని అన్నీ కూడా సాగులోనికి తీసుకుని వచ్చి, వ్యవసాయరంగానికి అనుగుణంగా వుండే విధంగా నీటిని మళ్లిస్తే, ఇదంతా రైతాంగానికి, వ్యవసాయ రంగానికి, బాగా ఉపయోగపడుతుందన్నటువంటి లక్ష్యంతో ఒక జల యజ్ఞాన్ని కూడా ఈ రాష్ట్రంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు చేపట్టారు. ఒకసారి ఆలోచన చేయండి. ఈ రాష్ట్రంలో దాదాపు 74 ప్రాజెక్టులను ఈ మూడు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు సాగు నీరు అందించేటటువంటి కార్యక్రమాన్ని రాజశేఖరరెడ్డి గారు చేపట్టారు. ఈ జల

యజ్ఞం కార్యక్రమంలో ప్రాజెక్టులు చేపట్టినాడు, ఆనాడు అందరూ కూడా మాట్లాడినారు. ఇవన్నీ కాగితాలకే పరిమితమవుతాయి, ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయలేం, నీళ్లు ఎక్కడి నుంచి వున్నాయ్, డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని ఈ రాష్ట్రంలో వున్నటువంటి కొంత మంది, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసినటువంటి నాయకులు ప్రస్తావించినటువంటి ఉదంతాలు కూడా వున్నాయి. మరి నేను వారికందరికి ఒక విషయం గుర్తు చేయదలచుకున్నాను. మీ ద్వారా ఈ రోజు జలయజ్ఞం పేరు మీద తీసుకున్నటువంటి ప్రాజెక్టులు అన్నీ కూడా ప్రధానంగా గోదావరి నదిపైనా, కృష్ణానది పైనా, మరి ఇతర జీవనదుల పైన తీసుకున్నటువంటి ప్రాజెక్టులను చూసినట్లయితే, మహా గొప్ప గొప్ప ప్రాజెక్టులు వున్నాయి. దేవాదుల ప్రాజెక్టు కానివ్వండి, ఇందిరాసాగర్ ప్రాజెక్టుకానివ్వండి, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు కానివ్వండి, అలాగే కృష్ణానది మీద తీసుకున్నటువంటి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కానివ్వండి, భీమ ప్రాజెక్టు కానివ్వండి, నెట్టెంపాడు ప్రాజెక్టు కానివ్వండి, ఈ మధ్య కాలంలో announce చేసినటువంటి చేవేళ్ల ప్రాణహిత ప్రాజెక్టు కానివ్వండి, ఈ ప్రాజెక్టులన్నీ కూడా చాలా గొప్ప గొప్ప ప్రాజెక్టులు. ఈ ప్రాజెక్టులు announce చేసి పనులు మొదలుపెట్టినపుడు, ఈ రాష్ట్రంలో వున్నటువంటి వ్యవసాయ శాస్త్రవేత్తలే కాదు, దేశంలో వున్నటువంటి వ్యవసాయ అభిమానులు కూడా ఈ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి చూస్తు వున్నారు. చాలా గొప్ప గొప్ప ప్రాజెక్టులు చేపట్టారు. వీటిని పూర్తి చేసినట్లయితే, ఈ బీడు పోయినటువంటి, ఎండిపోయినటువంటి భూములన్నీ కూడా సస్యశ్యామలం అయి, ఈ రాష్ట్రంలో చక్కటి వాతావరణం ఏర్పడి, పచ్చటి వాతావరణంలో పంటలు పండించేటటువంటి రైతాంగం కళకళలాడుతుందనే ఆశలతో వున్నారు. నేను మీ ద్వారా ఈ సభకు ఒకవిషయం గుర్తు చేస్తున్నాను. ఈ రోజు పారుతున్నటువంటి గోదావరి నది కానివ్వండి, ఈరోజు పారుతున్నటువంటి కృష్ణానది కానివ్వండి, ఈ వెనుకబడినటువంటి జిల్లాల నుంచే మరీ ముఖ్యంగా కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచే గోదావరి పారుతూ వుంది. అదే విధంగా కృష్ణానది కూడా వెనుకబడినటువంటి పాలమూరు జిల్లా నుంచి అనేక సంవత్సరాల నుంచి, దశాబ్దాల నుంచి పారుతూ వుంది. కానీ ఏనాడు కూడా ఈ బీడు పోయినటువంటి భూముల్ని, ఈ జిల్లాల్లో ఎండిపోయినటువంటి భూముల్ని, ఈ జిల్లాల్లో వున్నటువంటి వ్యవసాయరంగం మీద ఆధారపడినటువంటి రైతుల గురించి ఆలోచన చేసినటువంటి దాఖలాలు లేవు గత ప్రభుత్వం కాలంలో ఆలోచనే కాదు, అవి చేయాలని ప్రజలు కోరినపుడు కూడా, దాని మీద దృష్టి పెట్టినటువంటి దృష్టాంతం కూడా ఈ రాష్ట్రంలో ఎక్కడా లేదు.

మ.1.00

కేవలం గత 3 సంవత్సరాల నుంచే ఈ జిల్లాలో నదులు పారడం లేదు, గతంలో అనేక దశాబ్దాల నుంచే పారుతున్నాయి. కాని ఈ 3 సంవత్సరాల నుంచే పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి ఆలోచన చేశారు. అధ్యక్షా, అతి కష్టమైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఈ జిల్లాలో తెచ్చారు. ఒక్కొక్క ప్రాజెక్టు కింద కొన్ని వేల, లక్షల ఎకరాలను సాగులోకి ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో తెచ్చారు. తీసుకురావడమే కాదు ఈ 74 ప్రాజెక్టులలో ఈ 3 సంవత్సరాల కాలంలో కొన్ని పూర్తి చేశారు. దాదాపు 12 ప్రాజెక్టులు పూర్తి చేసి, ఈ రాష్ట్రంలో ఒక సంకేతాన్ని ఇచ్చారు. చేపట్టిన ప్రతి ప్రాజెక్టును చిత్తశుద్ధితో సంకల్పబలంతో పూర్తి చేస్తారనే నమ్మకం ఈ రాష్ట్ర ప్రజానీకానికి కల్పించారు. అంతేకాదు, 2009 నాటికి చేపట్టిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. 2009 నాటికి దాదాపు 30.43 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. అదే విధంగా 15.17 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేసే లక్ష్యాన్ని పూర్తి చేయడానికి సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. అంతే

కాదు, ఈ రాష్ట్రంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులే కాదు గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలలో చిన్న చిన్న చెరువుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న వారిని దృష్టిలో వుంచుకుని ఆ చెరువులను మరమ్మతు చేసి, దాదాపు 6.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలిగే విధంగా బాగు చేయడానికి రూ.10 వేల 44 కోట్లతో 21 జిల్లాలలో 3 వేల చెరువులను ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పుడు చేసే, ఈ ప్రాజెక్టులే కాదు,గతంలో వున్న ఇరిగేషను ప్రాజెక్టుల ద్వారా వున్న కాలువల ద్వారా పంటలు పండించుకునే ప్రాంతాలను బాగా చేయాలి.

అధ్యక్షా, గోదావరి డెల్టాను తీసుకున్నట్లయితే అక్కడ వున్న డ్రైనేజి సిస్టంను బాగు చేసి, తద్వారా రైతాంగానికి సరైన విధంగా నీరు అందించే లక్ష్యంతో దాదాపు రూ.3,361 కోట్ల డబ్బు గోదావరి డెల్టాకు కేటాయించడం జరిగింది. అదే విధంగా రెనోవేషన్ కార్యక్రమం కింద క్రిష్ణా డెల్టా వుంది. ఈ క్రిష్ణా డెల్టాను దృష్టిలో ఉంచుకుని, రూ.4,573 కోట్లు ఈ ఆధునికీకరణ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. అదే విధంగా బాగా వెనుకబడిన తుంగభద్ర ఎగువ స్థాయి ఆధునికీకరణకు రూ.463 కోట్లు వెచ్చించే కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దీనితో బాటు చిన్న తరహా నీటి ప్రాజెక్టులను వదలిపెట్ట లేదు. నాబార్డు నిధులతో రూ.1337 కోట్లతో చిన్న తరహా నీటి ప్రాజెక్టులను చేపట్టి, ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగం మీద ఆధారపడి వున్న రైతులను, రైతు కూలీలను, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక వేత్తలను, వ్యాపారస్థులను కాపాడే లక్ష్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. అందువల్లనే రాష్ట్ర వార్షిక డొమెస్టిక్ ప్రొడక్షను ఇంత స్థాయిలో వార్షిక రేటు కంటే ఒక స్థాయి ఎక్కువ పోడానికి కారణమయిందని మనవి చేస్తున్నాను. ఒక్కసారి ఆలోచన చేయండి.

అధ్యక్షా, ఇంత పెద్ద శాతం ప్రజానీకం వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవిస్తూ వుంటే ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, వ్యవసాయమే దండగ అని చెప్పి, ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేసిన ప్రభుత్వం రాష్ట్రంలోని రైతు కూలీలను దిక్కు లేని వాళ్లను చేసిన పరిస్థితి మనం చూశాము. ఈ విషయాలను సభ దృష్టికి ఎందుకు తెస్తున్నానంటే ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధినైనా ప్రగతినైనా అప్పుడు, ఇప్పుడు పోల్చి చూసినపుడే ఆ అభివృద్ధిని గుర్తించి, ఆస్వాదించి ఆ ఫలాలను పొందగలుగుతామని అర్థం చేసుకోవాలి. ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం గాని, రైతు కూలీలు గాని సస్యశ్యామలంగా, కడుపు నిండా రెండు పూటలా తిండి తిని హాయిగా వున్నారు. ఇదే రైతాంగం ఆ రోజు ఆత్మహత్యల పాలయ్యారు. వ్యవసాయ కూలీల దుస్థితి మీ దృష్టికి తెస్తున్నాను. శ్రామిక వర్గంలో దాదాపు 63 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి వున్నారు. వ్యవసాయ రంగం ఎప్పుడైతే కుంటుపడిందో ఈ 63 శాతం తినడానికి తిండి లేక పని చేయడానికి పని లేక వలసలు పోయి, చివరకు ఆకలి చావులకు గురి అయిన పరిస్థితి గత ప్రభుత్వంలో చూశాము. ఈ రోజు ఆ పరిస్థితి లేదు. ఎందుకంటే వ్యవసాయ రంగం మీద పూర్తి దృష్టి పెట్టడం వల్ల ఇన్ని కార్యక్రమాలు చేయడం వల్ల రైతాంగం రైతు కూలీలు ప్రశాంతంగా వున్నారని సభ దృష్టికి తెస్తున్నాను. అంతే కాదు, అధ్యక్షా, మరో విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తేవాలి.

ఏ ప్రభుత్వమైనా ప్రజాస్వామ్య రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ఆ రాష్ట్రంలో వున్న వెనుకబడిన తరగతుల, గిరిజనుల, దళితుల సంక్షేమం కోసం శ్రేయోరాజ్యంగా ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఒకసారి ఆలోచన చేస్తే, గతంలో ఈ సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు.

శ్రామిక వర్గాన్ని హరిజనులను గిరిజనులను వదలివేశారు. చివరకు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మధ్య తరగతి వారిని వదలివేశారు.

ఒకసారి ఆలోచన చేయండి, అధ్యక్షా, ఇటు పక్కన ప్రొడక్షను రేటు పెంచడమే కాదు, ఆక లితో ఆసరా లేకుండా అలో లక్ష్మణా అని బాధ పడుతున్న దీనులకు చేయూత నిచ్చి, ప్రజాస్వామ్య రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో పని చేసిన ముఖ్యమంత్రి సంక్షేమ రంగాన్ని, శ్రేయోరాజ్యాన్ని పక్కన పెట్టి, బహుళ జాతి సంస్థకు సిఇవోగా పని చేసినట్లు వర్ణించు కున్నారు. బహుళ జాతి సంస్థలో ఎవరయినా లాభాలు వచ్చే రంగాలను వుంచుకుని, లాభాలు రాని వాటిని గాలికి వదిలేస్తారు. కాని ఈ నాటి ముఖ్యమంత్రి శ్రేయోరాజ్యం కోసం, సంక్షేమ రాజ్యం కోసం ఒక దార్శనికుడుగా ఒక స్టేట్స్‌మన్‌గా వాటిని గురించి కూడా ఆలోచిస్తున్నారు.

ఏవయితే రెవిన్యూ రిసోర్సెస్ వున్నాయో, వ్యుత్పత్తి కారకాలు వున్నాయో ఆ సంపత్తిని సృష్టించే విషయంలో ఈ వర్గాలు కూడా పాలు పంచుకునే విధంగా చేయాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. కాబట్టే ఈ రోజున ఈ రేషియో సాధించుకోగలిగాము. ఉదాహరణకు, సాంఘిక సంక్షేమ రంగాలలో వ్యవసాయ రంగం ద్వారా ఉత్పత్తి సాధకాలు ఏవయితే వున్నాయో, అవి వాటిలో పాలు పంచుకునే విధంగా భూమి లేని నిరుపేద ప్రజలు ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో దాదాపు 5.69 లక్షల ఎకరాల భూమి నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర ఈ ముఖ్యమంత్రికి వుంది. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఎకరమైనా నిరుపేదలకు పంచారా? అదే విధంగా ఈ నాగరిక ప్రపంచా నికి దూరంగా గిరిజనులు అడవులలో అనేక సంవత్సరాలుగా బ్రతుకుతున్నారు. ఈ గిరిజనుల గురించి ఏనాడూ వారు ఆలోచించిన పాపాన పోలేదు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారిని దృష్టిలో వుంచుకుని 4 ఎకరాలకు తక్కువ కాకుండా భూమి యాజమాన్య హక్కును గిరిజనులకు ఇవ్వాలని ఈ మధ్య క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంది. ఆ గిరిజనులు కూడా ఈ సంపత్తి కారకాలయిన, ఈ సంపత్తిని సృష్టించే వ్యవ సాయరంగంలో పాలు పంచుకునే విధంగా అవకాశం కల్పించింది.

మ. 1.10

మన నేతలు చెప్పినట్లు, 4.25లక్షల ఇళ్లు పంపిణీ చేసింది. ఈ రోజు 80% ప్రజానీకానికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారు. దీని వల్ల ఏమి లాభం జరిగిందని అడగవచ్చు. వీరికి రేషన్ కార్డులు ఇవ్వ డం వల్ల, రేపు అర్హులైన వారికి కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది. తినడానికి తిండి ఇస్తూ, ఆహార భద్రత కల్పిస్తున్నారు. ఆరోగ్యశ్రీ విషయం ఆలోచించండి. రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద వారు, ధనవంతులు మాత్రమే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు. అనారోగ్యానికి గురైన గ్రామీణ ప్రాంత ప్రజానీకం, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కి, లోకల్ ఏరియా ఆసుపత్రులకు, ఆర్.ఎ మ్.పి. ల దగ్గరకు వెళ్లాల్సి వస్తోంది. దీన్ని గమనించిన ముఖ్యమంత్రి గారు, ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకు వచ్చారు. దీని ద్వారా పేద ప్రజానీకం ఏ కార్పోరేట్ ఆసుపత్రిలోనైనా వైద్యం చేయించుకోడానికి అవకాశం కల్పించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బి.పి.ఎల్. క్రింద ఉన్న వారికి ఆరోగ్య శ్రీ పథకమే కాకుండా, కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేయబోతోంది. గత 9 సంవత్సరాలు పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనేక కార్పోరేట్ ఆసుపత్రులు

వచ్చినా, పేద ప్రజానీకం గురించి ఏమీ చేయలేదు. ఈ ప్రభుత్వం నేడు పేద ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తోందని మనవి చేస్తున్నాను.

పెన్షన్స్ విషయానికి వస్తే, రాష్ట్రంలోఆసరా లేని వారు, వితంతువులు, వికలాంగులు ఉన్నారు. గత ప్రభుత్వం ఆరు లక్షల మందికి మాత్రమే రూ.75 చొప్పున పెన్షన్ ఇచ్చే వారు. ఈ రోజు అరవై లక్షల మందికి రూ. రెండు వందల చొప్పున, ప్రతి నెల ఒకటవ తేదీనే పెన్షన్ ఇచ్చే పథకాన్ని ఈ ప్రభుత్వం చేసింది. అనేక సంవత్సరాలుగా ఆసరా లేని ప్రతి పేద వారికి ఈ పెన్షన్స్ ఇస్తున్నారు. దీన్ని అందరూ అభినందించాలి. పేద వాడి కంట నీరు చూడరాదని స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అందరూ చెప్పారు. అలాగే ఆర్థిక అసమానతలను తొలగిస్తామని, పేదరిక నిర్మూలన చేస్తామని అన్నారు. నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో పనిచేస్తోందని తెలియజేస్తున్నాను. 'ఇందిరమ్మ ఇళ్లు' పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టి, అర్హులైన పేదలందరికి ఇళ్లు కట్టించి ఇస్తోందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో దళితులకు, గిరిజనులకు మారుతున్న గ్లోబలైజేషన్ పరిస్థితుల్లో కంప్యూటరైజేషన్, మల్టీ నేషనల్ కంపెనీలలు, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో వాటా లేకుండా చేశారు. అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో గత తొమ్మిది సంవత్సరాలు వారి పరిపాలన జరిగింది. ఈ రోజు ఈ ప్రభుత్వ హయాంలో సంపద సృష్టించి, కార్పోరేట్, మల్టీ నేషనల్ కంపెనీలు, సాఫ్ట్ వేర్ కంపెనీలు, ఐ.ఐ.టి. కాలేజీలు హైదరాబాద్‌లోని గచ్చీబౌలీలో ఏర్పాటు చేసినా ఒక్క ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి.లు జాయిన్ కావడానికి అవకాశం లేకుండా ఆ కాలేజీలు పెట్టారు. ఎక్కడా రిజర్వేషన్ లేదు. కానీ ఈ ప్రభుత్వ హయాంలో బాసర, ఇడుపులపాయ, నూజివీడులలో మూడు కాలేజీలు ఏర్పాటు చేసింది. వీటిల్లో రిజర్వేషన్ ఉంది. ఈ రోజు సంపద సృష్టించే సాఫ్ట్‌వేర్ కంపెనీలు, దళితులు, గిరిజనులను భాగస్వాములను చెసే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని చెప్పడంలో సందేహం లేదు.

(అంతరాయం)

నేను ఐదు నిమిషాల్లో ముగిస్తాను. సంక్షేమ రాష్ట్రంలో మాకు జరుగుతున్న న్యాయం గురించి మమ్ములను చెప్పుకోనీయకపోతే మేమేం చేయలేము. 'ఆమ్ ఆద్మీ భీమా యోజన' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దాదాపు 38 లక్షల ల్యాండ్ లెస్ పూర్ కి రాష్ట్ర ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ చేస్తున్నది. వీరంతా కొత్తగా రాష్ట్రంలో పుట్టుకు రాలేదు. అనేక సంవత్సరాలుగా రాష్ట్రంలోనే ఉన్నారు. వీరి గురించి గత ప్రభుత్వం ఆలోచన చేయలేదు. ఇది ఎంతో గొప్ప స్కీమ్. మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా జరగడం లేదని తెలియజేస్తున్నాను. ఇది కేవలం వై.ఎస్. రాజేశఖరరెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే దీన్ని చేస్తున్నదని తెలియజేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాలు చేసి రాష్ట్రాన్ని జి.డి.పి. పెంచడానికి ప్రయత్నం చేస్తోంది. సంక్షేమ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని, ఐ.టి. రంగాన్ని సర్వీస్ సెక్టర్‌ని మిళితం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు పనిచేస్తోంది. మీరు వీటి విషయాలే పట్టించుకోలేదని తెలియజేస్తున్నాను. కేవలం ప్రచారం కోసమే పనిచేశారు. మేము ప్రొడక్షన్ కోసం పనిచేస్తున్నాం. మీరు పబ్లిసిటి కోసం పాటు పడ్డారు. జి.డి.పి. కంటే, ఈ రాష్ట్ర వృద్ధి రేటు డబుల్ డిజిట్‌లోకి తెచ్చాము. ఇంత కంటే మంచి ఉదాహరణ వేరే అవసరం లేదని నేను తెలియజేస్తున్నాను. మీరు తొమ్మిది సంవత్సరాలు పాలించినా, ఎస్.సి. స్కాలర్‌షిప్స్ గురించి ఆలోచించలేదు. రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ఆలోచించలేదు. జిల్లా పరిషత్ స్కూల్స్‌లో, మునిసిపల్ స్కూల్స్‌లో చదివించేట్లు ఆలోచన చేశారు. దళితులకు మోడ్రన్ ఎడ్యుకేషన్ అందించాలన్న ఆలోచన చేయలేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. పబ్లిక్ ప్రైవేటు పర్టిసిపేషన్‌తో కార్పోరేట్ స్థాయి పాఠశాలలను ప్రతి నియోజకవర్గంలో 50%

రిజర్వేషన్స్ ఎస్.సి. ఎస్.టి.లకు ఇచ్చే ఆలోచన చేస్తున్నది. దీని ద్వారా మెరుగైన విద్యను అందించడానికి అవకాశాలు కల్పిస్తున్నారని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ముగించండి.

శ్రీ ఎమ్. భట్టి విక్రమార్క : గిరిజన మహిళల కోసం ఆ గిరిజన సంక్షేమం గురించి ఆలోచించాలి. 50 రెసిడెన్షియల్ స్కూల్స్, కస్తూరిబా పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభం చేసింది. గత ప్రభుత్వం ఏనాడు గిరిజనుల గురించి ఆలోచించలేదు. మీరు ఆనాడు బిల్ గేట్స్‌ను, క్లింటన్‌ని తీసుకువచ్చారు. ప్రచారం చేసుకొన్నారు. సరే కాదనడం లేదు. వారు వచ్చింది కూడా వాస్తవమే. కానీ సాధించిన ప్రగతి ఎంత? మీరు తీసుకు వచ్చిన ఎక్స్‌పోర్ట్స్ ఐదువేల కోట్లు అయితే, ఈ రాష్ట్ర ప్రభుత్వం 18 వేల కోట్లు సాధించింది. ఇది ప్రగతి. ఆ రోజు పరిశ్రమలు స్థాపించి సాధించిన ప్రగతి నామ మాత్రమైతే, ఈ రోజు ఎంత సాధించామో మీరే చూడండి. పరిశ్రమలలో ఎంతో ప్రగతి కనిపిస్తున్నది. రూ.12,350 కోట్లకు పెరిగింది. మీ తొమ్మిది సంవత్సరాల్లో చేసిన ప్రగతి కేవలం 4523 కోట్లు మాత్రమే అని తెలియజేస్తున్నాను. ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్ చూస్తే తీవ్రమైన గ్రోత్ రాష్ట్ర ప్రభుత్వం సాధించింది. రాష్ట్రంలో ఉన్న మైనారిటీలు రాష్ట్ర ప్రభుత్వం వదిలిపెట్టలేదు. మదర్సాల్లో మోడ్రనైజేషన్ గురించి, కంప్యూటరైజేషన్ గురించి చేస్తున్నది. మదర్సాల్లో మ్యాథ్స్ టీచర్స్, ఇంగ్లీష్ టీచర్స్‌ని పెట్టుకొంటూ, కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ని ఇప్పిస్తూ, జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామని చెప్పింది. మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నాలుగు శాతం రిజర్వేషన్‌ని ముస్లీమ్ మైనారిటీలకు కల్పించిందని తెలియజేస్తున్నాను.

(మైక్ కట్ చేయబడింది.)

మ. 1.20

ఈ రాష్ట్ర జనాభాలో ఉన్నటువంటి వ్యవసాయదారులు, హరిజనులు, గిరిజనుల గురించి , పారిశ్రామిక వేత్తల గురించి, ఐటి ఎక్స్‌పర్ట్సు గురించి , అందరి గురించి ఆలోచించి , సమగ్ర మైన ప్రణాళిక ద్వారా, ఈ రాష్ట్రాన్ని చిత్తశుద్ధితో, సంకల్ప బలంతో, ప్రజా సంక్షేమం అనే ఆలోచనలతో పాటుపడుతున్నటువంటి రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో పని చేస్తున్నది కాబట్టే ఈ రోజు ఇంత ప్రగతి సాధించాము. పేదరికం నిర్మూలనా కార్యక్రమం వంటి ఉన్నత లక్ష్యాలతో ఈ ప్రభుత్వం పని చేస్తున్నది కాబట్టే నిన్న గవర్నరు గారు కాబట్టే వారు కూడా ఈ ప్రభుత్వాన్ని అభినందించారు. మేం కూడా గవర్నరు గారిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించకుండా ఉండలేక పోతున్నామని మీ ద్వారా తెలియజేస్తూ , దయచేసి మీరందరూ ఈ విషయాలను గుర్తెరగాలని తెలియజేస్తూ, మేము గవర్నరు గారి ప్రసంగాన్ని బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నాకు కనీసం గంటైనా సమయం కావాలి. నేను మొదలు పెట్టగానే ఇక సమయం అయిపోతోంది ముగించండి అని చెప్పకండి. రేపు మళ్లీ కంటిన్యూ చేసే సంప్రదాయం ఉంది కాబట్టి ఆ విధంగా నాకు అవకాశం ఇవ్వండి. సార్, ఈ ప్రభుత్వంలో నలుగురు గవర్నర్సు 5 సంవత్సరాలు వారి తాలూకు నివేదికలు సమర్పించడం జరిగింది. గవర్నరు అడ్రెస్ చేయడం జరిగింది. ఇప్పుడు కూడా గవర్నరు గారు మాట్లాడుతూ, '' బాపూజీ ఆదర్శాలను సిద్ధంప చేయడానికి, తద్వారా ఆయనకు యోగ్యులైన వారసులం కావడానికి పునరరకితం కావడానికి మనం

దృడంగా సంకల్పిద్దాం ' ' అన్నారు. చాలా గొప్ప ఆశయం . ఇక్కడ గాంధీ గారి పేరు చెప్పుకోవడం తప్పితే, గాంధీయిజం ఎక్కడా కనపడటం లేదు. నేతి బీరకాయలో నెయ్యిలాగా గాంధీగారు, గాంధీయిజం, గాంధీ గారి పద్ధతులూ ఇవన్నీ మాటలవరకే పరిమితం అవుతున్నాయి తప్ప కాంగ్రెసు ప్రభుత్వంలో గాంధీ గారికి వ్యతిరేకమైన విధానంలోనే ప్రభుత్వాలు నడుపుతున్నారు. అంతేగాకుండా, ఈ గవర్నర్సు అడ్రెస్‌లో అంబేద్కర్ గారి పేరు కూడా మెంక్షన్ చేసి ఉంటే బాగుండేది. ఎందుకంటే వారు రాజ్యాంగ నిర్మాత కాబట్టి వారి పేరు మెన్షన్ చేసి ఉంటే చాలా బాగుండేది. వారంటారు...." Ours is a battle not for wealth or for the power. It is a battle for freedom and it is a battle for the reclamation of human personality." దేశానికి స్వాతంత్ర్యం రావడం అనేది వ్యక్తిత్వ వికాసానికే కాకుండా, నిజమైన స్వాతంత్ర్యం పేదప్రజలకు ఇవ్వాలన్న ధ్యేయంతో ఈ రాజ్యాంగ రచన చేశారు. అందుకే , స్వాతంత్ర్య పోరాటం జరిగింది. కాని ఈ రోజు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇక్కడ జరుగుతున్నదేమిటి? రాజ్యాంగంలో హ్యూమెన్ రైట్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కాని ఇక్కడ అవి ఎంతవరకూ కనిపిస్తున్నాయి? ఎంతవరకూ కల్పించబడుతున్నాయి? పౌర హక్కులకు ఏమాత్రం రక్షణ కల్పించని పరిస్థితులు ఈ రోజు రాష్ట్రంలో కనపడుతున్నాయి. ఎక్కడ చూసినా అరాచకం ఉంది. వ్యక్తిగత హక్కులు, పౌర హక్కులు ఎవరికీ నిలబడటం లేదు. ఈ రోజు ప్రజలు తమ సొంతం ఆస్తి ఎంతకాలం నిలబడుతుందో తెలియని స్థితిలో ఉన్నారు. ఈ రోజు ప్రజలకు ఒక అర ఎకరం భూమి ఉంటే, అది ప్రభుత్వం లాక్కుని ఏ టాటా బిర్లాలకు అప్పగిస్తుందో అన్న భయంతో, ఆదుర్దాతో ఉన్నారు.' రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన రక్షణ ఈ రోజు ఈ రాష్ట్రంలో ప్రజలకు ఏ మాత్రం కనిపించడం లేదు. 1947 మార్చి? 24 న స్వాతంత్ర్యం రాక ముందే లార్డ్ మౌంట్ బాటన్ నెహ్రూను అడిగారు. భారత దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమ్య ఏమిటో చెబుతారా అని. అప్పుడు వారు చెప్పారు 'ది ఎకనమిక్ ప్రాబ్లెం' అని. ఆర్థిక సమస్యలు ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్నాయని ఆ రోజు వారు చెప్పడం జరిగింది. 1947 లో వారు ఏ సమాధానం అయితే వారు ఇచ్చారో, ఈ రోజు అంటే 2008 లో కూడా మనం అదే సమాధానాన్ని ఇవ్వవలసి వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 60 ఏళ్లు అయినా , ఈ రోజు గాంధీ గారి వర్ధంతి ఉత్సవం జరుపుకుంటున్న పరిస్థితులలో కూడా మనం పేదరికం గురించి మాట్లాడవలసి వచ్చింది. ఈ రోజు మనం పేదలందరికీ పెన్షన్సు ఇస్తాం , ఇల్లు ఇస్తాం, పని ఇస్తాము, మీకు కిలో రెండు రూపాయలకు బియ్యం ఇస్తామని , మా మీద ఆధారపడి బ్రతకండని చెప్పే పరిస్థితులు ఈ రోజుకీ ఉన్నాయంటే, మన ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి ఆలోచించండి.

మనకి మన రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ఒకసారి చెప్పారు. వారు ఏమంటారంటే.. " In three thousand years of our history, people all over the world have come and invaded us and conquered our lands and conquered our minds. Form Alexander onwards, Greeks, Portuguese, British, French and Dutch, all of them came and looted us, took over what was ours. Yet we have not done that to anyone. We have not grabbed their lands, their culture and their history. We never tried to impose our way of life on them. Why? Because, we respect the freedom of others. రాష్ట్రపతిగా పని చేసేప్పుడు అబ్దుల్ కలాం గారు చెప్పినటువంటి మాటలు. ఆ రోజు పోర్చుగీసు వారు గాని, బ్రిటీషు వారు గాని, ఫ్రెంచ్ వారు, డచ్చి వారు గాని వీరందరూ కూడా మన దేశ సంపదను లూటీ చేసినటువంటి పరిస్థితులు వచ్చాయి. ఆ పరిస్థితులు, ఆ సంస్కారం పోవాలి.

వారి నుండి ఏ లూటీని తప్పించుకోవాలనుకున్నామో, తిరిగి ఈ కాంగ్రెసు ప్రభుత్వంలో ఆ లూటీయే ప్రతి రాష్ట్రం ఎదుర్కునేటువంటి పరిస్థితి ఉంది.

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

మనం ఎక్కడికి పోతున్నామో అర్థం కానటువంటి పరిస్థితిలో ఇప్పుడు ఉన్నాము.

(అంతరాయం )

అధ్యక్షా, సోదర సభ్యులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ పదాన్ని ధన్యవాదాలు చెప్పే 20 సంవత్సరాల కాలం గురించి చెప్పానండీ. ఇక్కడ ,అబ్దుల్ కలాం గారు రాష్ట్రపతి, మీకూ, మాకూ, అందరి వల్లా గౌరవం పొందిన వ్యక్తి , వారు వాడిన మాటలను నేను మీకు చెప్పాను. నా మాటలను నేను చెప్పలేదు.

మ.1.30

(అంతరాయం)

వాళ్లు అభ్యతరం పెట్టారు. ఇంకా నేను చాలా స్పష్టంగా చెపుతున్నాను. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలందరినీ లూటీచేస్తోంది. మరొక్కసారి చెపుతున్నాను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలను దోపిడీ చేస్తోంది.

(లూటీ చేసింది మీరు, దోపిడి చేసింది మీరు అని ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

MR. CHAIRMAN : If any unparliamentary word is there, it will not go on record.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, అన్-పార్లమెంటరీ పదములు మేమెప్పుడు ఉపయోగించడం లేదు.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్ర రావు గారు ఏదైనా ఉంటే .. that will not go on record. Their (Members from Treasury Benches) opinion is your quotation has not been properly quoted.

(లూటీ చేసింది మీరు, దోపిడి చేసింది మీరు అని ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, నేను వాడిన పదం మీరు రిఫర్ చేయండి, ఆలోచన చేయండి. అన్-పార్లమెంటరీ పదములను వాడలేదు.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్ర రావు గారు ఏదైనా ఎలిగేషన్ ఉంటే స్పెసిఫై చేయండి. You should be specific. ఎక్కడైనా ఏదైనా జరిగితే ఈ విధంగా జరిగింది మిస్‌యుస్ అని స్పెసిఫై చేయండి. అలా కాకుండా మీరు జనరలైజ్ చేస్తే వాళ్లు జనరలైజ్ చేస్తారు. అందువల్ల సమయం వృధా అవుతుంది గాని ప్రసంగం కంటిన్యుటీ వుండదు. ఇక్కడ రెడీగా వున్నారు, అక్కడా రెడీగా వున్నారు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మాట్లాడేటప్పుడు, నేను ఏమి మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో వారు వ్రాసి ఇస్తే నేను చదివేస్తాను. ఇక ఎందుకు నేను మాట్లడం, నాకు తెలియదు సార్ ఎలా మాట్లాడాలో.

శ్రీ కె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, వీరభద్ర రావుగారు, ఎందుకలా రెచ్చగొట్టే పదములు వాడుతున్నారో, ఎవరు వ్రాసిస్తే, ఆ పదాలు వాడుతున్నారో, ఏ ఉద్దేశంతో ఇలా చేస్తున్నారో.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, ఎవరూ వ్రాసి ఇవ్వలేదు, అబ్దుల్ కలాం గారి స్టేట్‌మెంట్ ఇది. అబ్దుల్ కలాంగారి స్టేట్‌మెంట్‌ని వారు అర్థం చేసుకోవడం లేదు .

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: గవర్నర్‌గారి ప్రసంగం అండి ఇది. దీనికింత పెద్ద రాద్దాంతం చేస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, అబ్దుల్ కలాంగారి తాలూకు స్టేట్‌మెంట్స్‌ను, పెద్దల తాలూకు స్టేట్‌మెంట్స్‌ను ప్రజంట్ గవర్నమెంట్‌కు ఇంటర్‌ప్రిట్ చేయడం సాంప్రదాయంగా వస్తున్నది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఏదైతే objectionble ఏదైతే పార్లమెంటరీ సాంప్రదాయం కాదో. That will not go on record అని చెప్పాము కదా.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, అలాగే ప్రభుత్వం గురించి నిన్న మాట్లాడినటువంటి......

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ బయటకు వెళ్లి బాగా మాట్లాడుకుంటారు.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, ఆ మాత్రం వాడి వేడి లేకపోతే శాసన మండలి రక్తి కట్టదు కదా. కొంచెం అటు ఇటు ఉండాలి, అలా లేకపోతే వినేవాళ్లకు ఇబ్బంది కదండి.

మిస్టర్ ఛైర్మన్ : ప్లీజ్ కంటిన్యూ Veerabhadra Rao Garu. Kindly make it nice.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మా సోదరులు, పెద్దలు, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటరావు గారు కూడా మాట్లాడారు. వారు మాట్లాడుతూ , ఈ ప్రభుత్వంలో చాలా అద్భుతమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా చాలా ఎక్స్‌లెంట్‌గా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. గతములో పంజాబ్ ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రతాప్ సింగ్ కైరాన్ వలె, మన ముఖ్యమంత్రిగారు అంత గొప్పగా కార్యక్రమాలు చేస్తున్నారని వారు చెప్పడం జరిగింది. I fully agree with you. ఎందుకంటే ప్రతాప్ సింగ్ కైరాన్‌కి కూడా ఒక హిస్టరీ వుంది. అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, ఆ చేసిన అభివృద్ధి అంతా కూడా అవినీతితో కూడిన అభివృద్ధి చేయడం జరిగింది. ఆ నాడు ప్రతాప్ సింగ్ కైరాన్‌ను సపోర్ట్ చేస్తున్న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూగారు. వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాల మీద ఎలిగేషన్స్ వస్తే, కంప్లైంట్స్ వసే. ఒక కమీషన్ వేయాల్సిన పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడింది. ఆ కమీషన్ విచారణ జరిపించి. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోను అవినీతి పేరుకుపోయింది. ఈయన అవినీతి ముఖ్యమంత్రని ఆనాడు ఆ

కమీషన్ నిర్ధారణ చేస్తే. ప్రధాన మంత్రికి వేరేమార్గం లేక ప్రతాప్ సింగ్ కైరాన్‌ని రాజీనామా చేయమని చెప్పారు. So, he has to resign from the Chief Ministership. Sir, that is the history of Sri Pratap Singh Khairan. ఇవ్వాళ కూడా ఇక్కడ ఉన్న పరిస్థితులు కూడా చూసినట్లయితే ఇది అంతా కూడా అవినీతితో కూడిన అభివృద్ధే.

SRI PALADUGU VENKATA RAO : Sir, it should not go on record like this.

MR. CHAIRMAN : He is not contradicting your speech.

మ.1.40

(టి . డి . పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణ కుమారి:- గౌరవ సభ్యులు పేరు తీసుకు వచ్చినప్పుడు ఆయన ఏదో ఎక్స్‌ప్లనేషన్ చెప్పాలనుకున్నాడు, చెప్పనివ్వాలి. ఇంకొకటి అధ్యక్షా వారు నిన్న మాట్లాడేటప్పుడు వాళ్లందరూ లేచి వెళ్లిపోయారు చాలా సేపు సభ్యులు మాట్లాడేటప్పుడు ఆబ్జెక్ట్ చేసి వాళ్లందరూ వెళ్లిపోవడం జరిగింది.

శ్రీ పాలడుగు వెంకట్రావు:- అధ్యక్షా, నేను చెప్పిన మాటను నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేను కంపేర్ చేసింది ప్రతాప్‌సింగ్ ఖైరాన్ నెహ్రూ టైములో The strongest Chief Minister. మొత్తం ఇండస్ట్రియలైజేషన్‌కి కారకుడు ఈ దేశంలో గ్రోత్ రేట్ పెరగడానికి ఇండియాలో మొట్ట మొదటి నాయకుడు ఖైరాన్. ఎప్పుడు కూడా ఒక విషయాన్ని మాట్లాడేటప్పుడు a "A simile is only in one aspect. Simile in simile, there is one quotation in English. "Simile is confined only to simile". ఆయనకు ఇంతమంది లేకపోతే ఇంకొక పని చేసుకున్నాడు, వాటికి సంబంధాలు వుండవు. ఒక విషయం చెప్పినప్పుడు ఆ విషయానికి వరస వుంటుంది తప్ప నేను చెప్పింది ప్రతాప్‌సింగ్ ఖైరాన్, ఇంత strong గా ఆ పంజాబ్‌ని తీసుకువచ్చాడు, ఇట్లా ఈ ముఖ్యమంత్రిగారు తీసుకు వస్తున్నారని ఆ simile is confined only to simile.

శ్రీ దాడి వీరభద్రరావు:-పెద్దలు వెంకట్రావుగారు I don't disagree with him. But in other aspects, I request him to agree with my view point. అదే విధంగా మరి పెద్దలు వారు నిన్న కూడా ఏమన్నారంటే ఈ జలయజ్ఞాన్ని వాటిని అపోజ్ చేస్తుంటే వాళ్లందరినీ అండమాన్ జైల్ సాలిటరీ కన్‌ఫైన్‌మెంట్‌లో పెట్టాలి అన్నారు అంటే ఈ ప్రభుత్వం పలు విధానాల్ని ప్రజాస్వామ్య పరిపాలనలో ఏ ఒక్కరు అపోజ్ చేసినా, ఇది తప్పు అని ఏ ఒక్కరు చెప్పినా వారిని అండమాన్ జైలుకు పంపించేస్తారన్నమాట. ఇదేనా ప్రభుత్వ విధానం అని అడుగుతున్నాను. ఈ విధమైనటువంటి పరిస్థితుల్ని ఏదైనా ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారు రమారమి యాభై శాతం మంది వుంటారు. ఏ ప్రభుత్వమైనా 100% ఓటింగ్‌తో పరిపాలన చెయ్యరు, ఓటింగ్ రాదు, తప్పనిసరిగా more than 50% , even మైనారిటీ గవర్నమెంట్సు కూడ రోల్ చేస్తున్నాయి. అయితే అటువంటి పరిస్థితుల్లోప్రభుత్వాన్ని విమర్శించడం అన్నది, ప్రభుత్వ విధానాల్ని ఖండించే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంది, ప్రతి పౌరుడికి ఉంది. అందుచేత ఈ ప్రభుత్వ విధానాల్ని కాని, ప్రభుత్వ కార్యక్రమాల్ని కాని వాటి తాలూకు లేదా సిద్ధాంతాల్ని కాని ఎవరమైనా విమర్శిస్తాము, విమర్శల్ని విని వాటికి

సమాధానాలు చెప్పేటటువంటి పరిస్థితులో, ఇంకా వీలైతే దాన్ని రెక్టిఫై చేసుకునేటువంటి పరిస్థితిలో ఉండాలని కోరుతున్నాము. రెక్టిఫై చేసుకోలేదనుకోండి నష్టపోయేది మీరే, మేమేమీ నష్టపోము. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మీరు ఎవరి మాట వినరు, మీరు మేము చెప్పేటటువంటి పరిస్థితుల్ని కూడా మీరు వినిపించుకునే పరిస్థితిలో ఉండరు, ఎంతసేపు ముఖ్యమంత్రి గారిని పొగిడితే తప్ప మనకి లాభం లేదు అన్నటువంటి పరిస్థితిలో వుంటే అప్పుడు నాకేమీ అభ్యంతరం లేదు. ఇందులో ఏమైనా పొరపాట్లు వుంటే, ప్రభుత్వ విధానాలలో పొరపాట్లు వుంటే , ఎవరమైనా పాయింట్ అవుట్ చేస్తాము, వాటిని సవరించుకుని ముందుకు వస్తే అది మీకే లాభం, మాకేమీ లాభం లేదు. మీరు సవరించుకోలేదంటే అది మాకే లాభం . అందుచేత ఏదైనా మంచిదే, ఏదైనా పర్వాలేదు .

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 a.m. on Friday, the 15th February, 2008.

(The House then adjourned at 1.46 p.m. to meet again at 10..0 a.m. on Friday, the 15th February, 2008)

– – – – –